నవతెలంగాణ
నల్లగొండ
1
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

పోస్టల్ బ్యాలెట్ ఓటర్లు ఓటు నమోదు చేసుకోవాలి



- ఆర్డీవో శ్రీనివాసరావు

నవతెలంగాణ-మిర్యాలగూడ

పోస్టల్ బ్యాలెట్ వేసేందుకు అభ్యర్థన పెట్టుకున్న ఓటర్లు పట్టణంలోని కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో ఓటు హక్కును నమోదు చేసుకోవాలని ఆర్డిఓ శ్రీనివాసరావు సూచించారు శుక్రవారం కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో ఏర్పాటుచేసిన ఫెసిలిటేట్ సెంటర్ ను ఆయన పరిశీలించి మాట్లాడారు. ఈనెల 3 నుంచి 8వ తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ కు దరఖాస్తు చేసుకున్న ఓటర్లు కేఎన్ఎమ్ డిగ్రీ కళాశాలలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల మధ్యన ఓటు హక్కును వినియోగించుకోవాలని సూచించారు. ఓటరు ఓటు వేసేందుకు వచ్చేముందు ఏదైనా గుర్తింపు కార్డును తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు తదితరులు ఉన్నారు.

వేసవి హాకీ శిక్షణా శిబిరం ప్రారంభం

నవతెలంగాణ -చిట్యాలటౌన్

మండలంలోని ఉరుమడ్ల గ్రామంలోని తెలంగాణ క్రీడా ప్రాంగణంలో నల్గొండ జిల్లా యువజన , క్రీడా శాఖ ఆధ్వర్యంలో హాకీ క్రీడా వేసవి శిక్షణ శిబిరాన్ని శుక్రవారం సీనియర్ హాకీ క్రీడాకారుడు , వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పరమేష్ , సీనియర్ హాకీ క్రీడాకారుడు గంగాపురం రాము శిక్షణ శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటల వల్ల శారీరక మానసిక ఉల్లాసం కలుగుతుందని, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. ఈ నెల 31 వరకు ఉదయం , సాయంత్రం శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలుగు చంద్ర శేఖర్ , సీనియర్ క్రీడాకారుడు ఉయ్యాల లింగస్వామి నవీన్ పాల్గొన్నారు.



గరీబోళ్ల నడ్డి విరిచిన మోడీ ప్రభుత్వం

- లోక్‌సభ ఎన్నికల్లో ఆ రెండు పార్టీలకు బుద్ధి చెప్పాలి
- కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తాం
- నల్లగొండ రోడ్ షోలో మాజీ మంత్రి తన్నీరు హరీశ్‌రావు

నవతెలంగాణ- నల్లగొండ టౌన్





ధరలు పెంచి మోదీ ప్రభుత్వం గరీబోళ్ల నడ్డి విరిచిందని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు విమర్శించారు. లోక్‌సభ ఎన్నికల్లో ఓట్ల కోసం బీజేపీ కాంగ్రెస్, నేతలు ప్రచారానికి వస్తే బుద్ధి చెప్పడానికి మహిళలు, చీపుర్లు, చాటలతో సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. శుక్రవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నల్లగొండ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి ప్రచారంలో భాగంగా ఎన్టీఆర్ విగ్రహం నుండి గడియారం వరకు హరీష్ రావు రోడ్ షో నిర్వహించారు. కార్నర్ మీటింగ్ లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రధానమంత్రి నరేంద్రమోదీలపై తీవ్ర విమర్శలు గుప్పించారు.మోడీ మత విద్వేషాలు రెచ్చగొట్టినా, రేవంత్ రెడ్డి బూతులు మాట్లాడినా అవి ఎన్నికల కమిషన్ కు కనిపించవని..కానీ కేసీఆర్ ప్రశ్నిస్తూ గట్టిగా కొట్లాడుతుంటే మాత్రం ఆయన ప్రచారాన్ని ఆపుతున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. కేసీఆర్ బస్సు యాత్ర చేస్తానంటే గజ గజ వణుకుతున్నారని, రెండు రోజులు ప్రచారాన్ని ఆపినంత మాత్రాన ఏమవుతుందని, ఆయన ప్రజల గుండెల్లో ఉన్నారన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక బోర్లలో నీళ్ల లేవు, బావుల్లో నీళ్ల లేవు, తాగడానికి నీళ్లలేవని విరుచుకుపడ్డారు. పంటలు ఎండిపోతున్నాయి. కరెంటు ఉండడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు.తెలంగాణ లో వద్దురో ఈ కాంగ్రెస్ పాలన అని ప్రజలు మొత్తుకుంటున్నారన్నారు. రైతులను నమ్మించి మోసం చేసి గద్దెనెక్కిన రేవంత్‌కు ఎన్నికల్లో పార్లమెంట్ ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలన్నారు. కేసీఆర్ హయాంలో వడ్లను గిట్టుబాటు ధరకు కొన్నామన్నారు. రూ. 500 బోనస్‌తో రూ.2500కు కొంటామన్న రేవంత్... ఇప్పుడు రైతులు రూ.1800లకే అమ్ముకుంటుంటే ఏం చేస్తున్నారు.? అని ప్రశ్నించారు. కేసీఆర్ కరోనా సమయంలో సైతం రైతుబంధు ఆపలేదన్నారు. రేవంత్ రైతులకిచ్చిన రైతుబంధు రూ.15వేలు, కౌలురైతులకు రూ.15వేలు, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఇస్తామని ఒక్క హామీని కూడా ఎందుకు నెరవేర్చలేదని ప్రశ్నించారు. పైగా రూ. 2 లక్షల రుణమాఫీ ఎగ్గొట్టారన్నారు.అవ్వాతాతలకు రూ.4 వేల పింఛన్ ఇస్తామని వాళ్లనూ మోసం చేశారని ధ్వజమెత్తారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని రేవంత్ చెప్పారని... వాళ్లకు రూ. 10 వేలు బాకీపడ్డారన్నారు. ఆడపిల్లల పెళ్లికి తులం బంగారం ఇస్తామన్నాడన్నారు. రెండు నెలల్లో లక్ష లగ్గాలు జరిగాయని... రేవంత్ ఇస్తానన్నా లక్ష తులం బంగారం బాకీ పడ్డాడని అన్నారు.మన గుండెలమీద తన్నిన రేవంత్ రెడ్డిని ఎంపీ ఎన్నికల్లో గడ్డపారలై పోటుపొడవాలని విమర్శించారు. 4 నెలలైనా హామీలు నెరవేర్చని కాంగ్రెస్‌కు మళ్లీ ఓటేసి మోసపోదామా..? అని ప్రశ్నించారు. బీజేపీ పదేళ్ల పాలన ప్రజలకు ఒక్క మేలైనా చేసిందా? అని నిలదీశారు. చెప్పుకోడానికి ఏమీ లేదు కనుక క్యాలండర్లు, అక్షింతలు పంచుతున్నారని ఎద్దేవా చేశారు. ధరలు పెంచి మోదీ ప్రభుత్వం గరీబోళ్ల నడ్డి విరిచిందని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతులను ఎంపీ ఎన్నికల్లో గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ మెడలు వంచి హామీలను అమలు చేయిస్తామని స్పష్టం చేశారు. మాజీమంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో చోటా బాయ్, కేంద్రంలో బడా బాయ్ లు ఇద్దరూ ఒక్కటే అన్నారు.కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండు ఒకటే అని పేర్కొన్నారు. లోపాయికార ఒప్పందంతోనే రెండు పార్టీలు కొన్నిచోట్ల పోటీ చేస్తున్నాయని ఆరోపించారు.రేవంత్, మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తున్నారని తెలిపారు.రాష్ట్రానికి మోడీతో ఒరిగిందేమీ లేదని కేసీఆర్ మొదలుపెట్టిన బస్సు యాత్రతో రేవంత్ రెడ్డికి వణుకుడు మొదలైందన్నారు.ప్రజల పక్షాన నిలబడింది ఒక్క కేసీఆర్ మాత్రమే అని కాంగ్రెస్, బీజేపీ కుట్రలు ప్రజలకుఅర్థమైపోయిందన్నారు.లోకసభ ఎన్నికలో రాష్ట్రంలో 16 సీట్లలో బీఆర్ఎస్ పార్టీ గెలవబోతోందని తెలిపారు. పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి మాట్లాడుతూ నేను నాయకుడిని కాదు మీ సేవకుడిని మీ బాధలు తెలిసినోడిని మీ సమస్యలు పరిష్కరించాలంటే ఈనెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి పార్లమెంటుకు పంపాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్, జిల్లా పరిషత్ చైర్మెన్ బండ నరేందర్ రెడ్డి, నల్లగొండ దేవరకొండ తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి, రవీందర్ కుమార్ నాయక్, గాదరి కిషోర్ కుమార్, నల్లగొండ ఎన్నికల ఇన్‌చార్జ్ మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయ్ సింహ రెడ్డి, నల్లగొండ మాజీ మున్సిపల్ చైర్మన్ మందడి సైదిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



కార్మికుల హక్కులను కాలరాస్తున్న మోడీని గద్దె దించాలి

- మోడీ మూడోసారి అధికారంలోకొస్తే దేశాన్ని అమ్మేస్తాడు
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి

నవతెలంగాణ- మునుగోడు

కార్మికుల హక్కుల కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా కొట్లాడి సాధించుకున్న హక్కులను కాల రాసేందుకు కుట్ర చేస్తున్న మోడీని ఈ పార్లమెంట్ ఎన్నికల్లో గద్దె దించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని కల్వకుంట్ల గ్రామంలో సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి జహంగీర్ ప్రచారం లో భాగంగా ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ప్రచారం చేపట్టారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ అధికారంలోకి మూడోసారి వస్తే దేశాన్ని స్వదేశీ విదేశీ కార్పొరేట్ శక్తులకు హోల్ సేల్ గా అమ్మేస్తాడని తెలిపారు . గత పది సంవత్సరాలుగా బిజెపి కార్మికులు , రైతు , పేదవాళ్లకు వ్యతిరేక విధానాలను అనుసరించడం సిగ్గుచేటని అన్నారు . ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని పౌర హక్కులను కాపాడుకునేందుకు రేపు జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పినప్పుడే మనుగడ ఉంటుందన్నారు. మోడీ మోసపూరిత మాటలతో మత , దేవుళ్ళ సెంటిమెంటు తో ప్రజలను మధ్యపెట్టి మోసగించి మరోసారి అధికారంలోకి రావాలని చూస్తున్నారన్నారు . బీజేపీకి ఎన్నికల్లో అవకాశం ఇస్తే ఎమర్జెన్సీ తలపించే విధంగా పాలన ఉంటుందన్నారు.రాష్ట్రంలో గత పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రజా సమస్యలను విస్మరించి అంకారపూరితంగా పరిపాలన కొనసాగించిందని అన్నారు . ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేందుకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చిన డిమాండ్ చేశారు . పూటకో పార్టీలు మార్చే నాయకులను ఓడించాలని, మునుగోడు నియోజకవర్గ వెనుకబాటుకు కారణం గత పాలకులే కారణమని ఆయన అన్నారు. మూసీ నది ప్రక్షాళన చేయాలని పాదయాత్రలు,సాగు,తాగునీరు కోసం పోరాటాలు నిర్వహించడంలో కమ్యూనిస్టులు కీలకపాత్ర పోషించారని ఆయన అన్నారు. మునుగోడు నియోజకవర్గం లో ఇండ్ల స్థలాల కోసం, కార్మికుల కోసం, గీత కార్మికుల సమస్యల కోసం, పేద ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాడింది కమ్యూనిస్టు లేనని ఆయన అన్నారు.భువనగిరి పార్లమెంట్ ఏర్పడిన 2009 ఎన్నికల నుండి సిపిఎం పోటీ చేస్తుందన్నారు. అందుకే నిరంతరం నిజాయితీగా, నికరంగా, అవినీతికి తావులేకుండా ప్రజాసమస్యలపై పోరాడే తమ ను ఆశీర్వదించి సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం , జిల్లా కమిటీ సభ్యులు చాపల మారయ్య , మండల సహాయ కార్యదర్శి వరికుప్పల ముత్యాలు , నారబోయిన నరసింహ , గ్రామ శాఖ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఖర్చులను చెక్కు లేదా డీడీ రూపంలో చెల్లించాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



పార్లమెంటు ఎన్నికల సందర్భంగా పోటీలో ఉన్న అభ్యర్థులు నామినేషన్ వేసిన రోజు నుండి ఎన్నికల ఫలితాలు వెలువడే వరకు ఎన్నికల కోసం చేసే ఖర్చును చెక్కు లేదా డీడీ రూపంలో మాత్రమే చెల్లించాలని కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా జిల్లాకు నియమించబడిన ఎన్నికల వ్యయ పరిశీలకులు కళ్యాణ్ కుమార్ దాస్ తెలిపారు. అలాగే ప్రతి అభ్యర్థి తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతాను తెరిచి ఉండాలని తెలిపారు. లోక సభ ఎన్నికలలో పోటీలో ఉన్న అభ్యర్థుల ఎన్నికల ఖర్చులకు సంబంధించిన వివరాల తనిఖీలో భాగంగా శుక్రవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్ లో అభ్యర్థుల ఎన్నికల ఖర్చుల లెక్కలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల వ్యయ పరిశీలకులు పోటీలో ఉన్న అభ్యర్థులకు వారి ప్రతినిధులకు పలు సూచనలు చేస్తూ అభ్యర్థులు ఎన్నికలు పూర్తి అయ్యేవరకు కేవలం 10000 రూపాయల వరకు మాత్రమే నగదు ఖర్చు చేసేందుకు అవకాశం ఉందని, ఆ మొత్తం సైతం బ్యాంక్ నుండి విత్ డ్రా చేసి ఖర్చు చేయవలసి ఉంటుందని, పదివేలకు మించి ఎట్టి పరిస్థితుల్లో నగదును ఖర్చు చేయడానికి వీలులేదని, ఖర్చు మొత్తం చెక్కులు లేదా డిడి రూపంలో చేయాలని చెప్పారు. అభ్యర్థులు ఎన్నికల నియమ నిబంధనలను తూ.చ తప్పకుండా పాటించాలని, అభ్యర్థులు మూడు పర్యాయాలు వారి ఎన్నికల ఖర్చుల వివరాలు ఎన్నికల పరిశీలకులతో తనిఖీ చేయించుకోవాలని, లేనట్లయితే ప్రజాప్రతినిధ్య చట్టం 1951 ప్రకారం ఎన్నికలలో అనర్హత కింద పరగనించబడతారని తెలిపారు. అసిస్టెంట్ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ సురేష్, అకౌంటింగ్ టీం, పోటీలో ఉన్న అభ్యర్థులు ఉన్నారు.

పోలింగ్ నిర్వహణలో...
అధికారులు తప్పులకు పాల్పడితే సస్పెండ్ , కేసు నమోదు

- 5తేదీ వరకు పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్
- హోం ఓటింగ్ విధానాన్ని పరిశీలించిన కలెక్టర్ దాసరి హరిచందన

నవతెలంగాణ -దేవరకొండ



పోలింగ్ నిర్వహణలో పీఓ, ఏపీఓ, ఓపీవోలు తప్పులు చేసినట్టయితే సస్పెండ్ తో పాటు, ఎన్నికల నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేస్తామని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి దాసరి హరిచందన హెచ్చరించారు.శుక్రవారం పట్టణంలోని ఎంకేఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పీఓ, ఏపీఓలకు ఇస్తున్న పార్లమెంట్ ఎన్నికల 2వ విడత శిక్షణా తరగతుల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతకుముందు కళాశాలలో ఎన్నికల విధులలో ఉన్న ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం వినియోగించుకునేందుకు ఏర్పాటు చేసిన ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించారు. మాక్ పోల్, టెండర్ ఓటుతో పాటు, ఈవీఎం, బీయూ, సీయూలను ఎలా అనుసంధానం చేయాలో అడిగి తెలుసుకున్నారు . మాక్ పోలింగ్ సమయం, అదేవిధంగా పోలింగ్ స్టేషన్లో చేయవలసిన విధులు, ఇతర అంశాలను శిక్షణకు హాజరైన పీఓ, ఏపీఓలను అడిగారు . ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల విధులకు నియమించబడిన ఉద్యోగులందరూ పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలో 6 ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈనెల మూడవ తేదీ నుండి 5వ తేదీ వరకు సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని తెలిపారు. పీఓ, ఏపీఓ, ఇతర పోలింగ్ సిబ్బంది ఎట్టి పరిస్థితులలో పోలింగ్ పట్ల నిర్లక్ష్యంగా ఉండవద్దని, ఒకవేళ ఎవరైనా పోలింగ్ నిర్వహణలో తప్పులు చేసినట్లయితే సస్పెండ్ కావడమే కాకుండా, ఎన్నికల నిబంధనలు ప్రకారం కేసులు నమోదు అవుతాయన్నారు .పోలింగ్ నిర్వహణకై ఎన్నికల సంఘం జారీ చేసిన హ్యాండ్ బుక్ ను మార్గదర్శకాలను ఒకటికి రెండుసార్లు జాగ్రత్తగా చదువుకోవాలని, ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా , పోలింగ్ నుఅందరూ బాధ్యతగా నిర్వహించాలని సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ దేవరకొండ పట్టణంలోని పాత సత్యసాయి కాలేజీ రోడ్ లో 91 సంవత్సరాలు నిండిన సీనియర్ సిటిజన్ బి ఎన్ శామ్యూల్ హెూమ్ ఓటింగ్ సౌకర్యాన్ని వినియోగించుకోగా, వారి ఇంటికి వెళ్లి ప్రత్యక్షంగా హోం ఓటింగ్ విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ వెంట దేవరకొండ ఆర్డిఓ శ్రీరాములు, స్థానిక తహసిల్దార్ సంతోష్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజవర్గ ప్రాంతంలోని పలు చోట్ల 45-48 డిగ్రీల పైగా ఉష్ణోగ్రత నమోదు కావడం ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.అధిక ఉష్ణోగ్రత ఉండడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లి వచ్చిన తర్వాత అలసటగా అనిపించడం, శరీరం వేడి కావడం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చక్కెర ,ఉప్పు ద్రవాలతో పాటు శీతల పానీయాలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులకు వెళ్ళే వారు ఉదయమే వెళ్లి త్వరగా ఇండ్లకు చేరుకోవాలని పేర్కొన్నారు.

రూ:9,20,000 వేలు జప్తు

నవతెలంగాణ-నార్కట్‌పల్లి



పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 సందర్భంగా శుక్రవారం. నార్కట్ పల్లి ఎస్ఐ నర్రా అంతీ రెడ్డి, వారి సిబ్బంది మండల కేంద్రంలో వాహనాలను తనిఖీ చేయగా ఎలాంటి ఆధారాలు లేకుండా 9 మంది వ్యక్తుల వద్ద నుండి, రూ: 9,20,000 వేలు పట్టుబడాయి. ఆ డబ్బులకు ఎలాంటి ఆధారాలు చూపనందున డబ్బులు పట్టుబడి చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

103 ఏసీలు, రిఫ్రిజిరేటర్లు పట్టివేత

ఎలాంటి ఆధారాలు లేకుండా 103 ఏసీలు , రిఫ్రిజిరేటర్లు, హైదరాబాదు నుండి నల్లగొండకు తరలిస్తుండగా శుక్రవారం మండల కేంద్రంలో పోలీసులు పట్టుకున్నారు. స్థానిక ఎస్సై నర్ర అంతి రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... జాతీయ రహదారి వెంబడి నార్కట్ పల్లి ఎస్ఐ , వారి సిబ్బంది పార్లమెంట్ జనరల్ ఎలక్షన్ 2024 ఎలక్షన్స్ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. ఎలాంటి ఆధారాలు లేకుండా 103 ఏసీలు , రిఫ్రిజిరేటర్లు, హైదరాబాదు నుండి నల్లగొండకు తరలిస్తుండగా పట్టుకున్నారు. ాటి విలువ రూ: 23,25,430 ఉంటుంది. వీటిని నల్లగొండ కమర్షియల్ టాక్స్ ఆఫీసర్‌కు అప్పగించినట్టు తెలిపారు.

మహిళలు స్వేచ్ఛగా బతకాలంటే ...
కమ్యూనిస్టులను పార్లమెంటుకు పంపించండి

- . సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు ప్రమీల

నవతెలంగాణ- నకిరేకల్



మహిళలు స్వేచ్ఛగా బతకాలంటే కమ్యూనిస్టులను పార్లమెంట్‌కు పంపించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల ప్రజలకు విజ్ఞప్తి చేశారు. గురువారం రాత్రి పట్టణంలోని పన్నాల గూడెంలో మహిళా సంఘం ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీజేపీ పదేళ్ల పాలనలో మహిళల మనోభావాలు దెబ్బతిని వారు చచ్చిన జీవ శవంలా బతికీడుస్తున్నారన్నారు. మహిళలపై బిజెపి ప్రభుత్వానికి పాలకవర్గాలకు ఎలాంటి దయాదాక్షిణ్యాలు లేవన్నారు. మహిళలపై ఎన్ని రకాల దారులు జరుగుతున్న బీజేపీ ఎంపీలు ఒక్కరు కూడా నోరు తెరవని పరిస్థితి ఉందన్నారు. బీజేపీ మళ్లీ అధికారులకు వస్తే మహిళల బతుకు ప్రశ్నార్థకంగా మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. మోడీ పాలనకు వ్యతిరేకంగా పార్లమెంటు లో కమ్యూనిస్టులను అధిక సీట్లలో గెలిపించాలని కోరారు. భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం నుండి సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ పోటీ చేస్తున్నాడన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓటు వేసి జహంగీర్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని కోరారు. ఈ సమావేశంలో ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు చనగాని నాగమణి, పన్నాల శశికళ, గురిజ స్వరూప, ఇందిరా తదితరులు పాల్గొన్నారు.

'స్వార్థపరులు మాత్రమే బీఆర్ఎస్‌ను వీడారు'

నవతెలంగాణ -కొండమల్లేపల్లి



పూటకో పార్టీ మారేటటువంటి స్వార్థపరులు మాత్రమే బీఆర్ఎస్‌ని వీడారే తప్ప కార్యకర్తలు, ఓటర్లు ఏ ఒక్కరు కూడా పార్టీని వీడలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మండల యూత్ అధ్యక్షులు ఆర్ తులసి రామ్ నాయకులు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలో ఏర్పాటు చేసినే విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిపోయిందని మతి భ్రమించి మాట్లాడుతున్నారే తప్ప గ్రామాలలో, పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ అభిమానులే ఎక్కువ ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 10 ఎంపీ సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. నల్లగొండ జిల్లా ఎంపీ అభ్యర్థి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఒక కొండమల్లేపల్లి మండలం నుంచే పదివేల ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గుండెబోయిన లింగం యాదవ్, ఆర్ శ్రీను నాయక్, ఎంపీటీసీ నేనావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ గోవింద్ నాయక్, పెద్ద శెట్టి సత్యనారాయణ, నరేందర్, వెంకటేష్, పాండు పాల్గొన్నారు.

పదవతరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ- త్రిపురారం

మండలకేంద్రంలోని లిటిల్ ఫ్లవర్ హై స్కూల్ లో పదవతరగతిలో 10జీపీఏ సాధించిన విద్యార్థులను శుఎమ్మెల్యే జయవీర్‌రెడ్డి అభినందించారు. మంచిగా చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించిన మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో త్రిపురారం మండల కాంగ్రెస్ నాయకులు పాఠశాల ప్రిన్సిపల్ కందిమల్ల దామోదర్, కరస్పాండెంట్ తుమ్మలపల్లి వెంకటరెడ్డి, ఉపాధ్యాయులు మెరుగు మహేష్, వెంకట్, పరమేశ్వర చారి, నరేష్, అహ్మద్ సైదయ్య నరేష్ పాల్గొన్నారు.

అవకాశవాద, మతోన్మాద రాజకీయ పార్టీల అభ్యర్థులను ఓడించండి

- నేడు సీపీఐ(ఎం) అభ్యర్థి రోడ్ షో
- పొలిట్‌బ్యూరో సభ్యులు అగ్రనేత రాఘవులు రాక
- చెరువు అన్నారంలో బహిరంగ సభ
- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి

నవ తెలంగాణ -కట్టంగూర్



భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో అవకాశవాద, మతోన్మాద పార్టీల అభ్యర్థులను ఓడించాలనిసీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు తుమ్మల వీరారెడ్డి అన్నారు.శుక్రవారం సీపీఎం మండల కమిటీ సమావేశం అమరవీరుల స్మారక భవనంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మే 4 శనివారం సాయంత్రం ఈదులూరు, మునుకుంట్ల కలిమెరా, కట్టంగూరు, ఐటిపాముల, చెరువు అన్నారం వరకు రోడ్ షో అనంతరం అన్నారం లో బహిరంగ సభ జరుగుతుందని ఆయన తెలిపారు. సభకు ముఖ్యఅతిథిగా సిపిఎం పొలిటి బ్యూరో సభ్యులు బివి రాఘవులు హాజరవుతుని చెప్పారు ప్రజాసమస్యలు పట్టని కాంగ్రెస్, బీజేపీ, తెరాస అభ్యర్థులను ఓడించాలని,ప్రజల సమస్యలపై అవగాహనా కలిగిన ఏకైక నాయకుడు జహంగీర్ అని ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే జహంగీర్ ని గెలిపించాలని కోరారు. జరిగే రోడ్ షో బహిరంగ సభలో విజయవంతం చేయాలని కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, జిల్లా కమిటీ సభ్యులు గంజి మురళీధర్, దండెంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, మండల కార్యదర్శి పెంజెర్ల సైదులు మండల కమిటీ సభ్యులు కట్ట బక్కయ్య ,చిలుముల రామస్వామి, మురారి మోహన్, జాల రమేష్, ఊట్కూరు సుజాత శ్రీను, ఉడుగుండ్ల రామకృష్ణ ఊట్కూరు యాదయ్య, మాద సైదులు, రవీందర్,పెంజర్ల కృష్ణ, ప్రవీణ్ పాల్గొన్నారు.

బాధితులకు సెల్ ఫోన్లు అప్పగింత

నవతెలంగాణ-కొండమల్లేపల్లి



పట్టణానికి చెందిన దుండిగళ్ల వెంకటేశ్వర్లు స్థానిక చౌరస్తా సెంటర్ వద్ద బస్సు ఎక్కుతుండగా సెల్‌ఫోన్ పోగొట్టుకున్నాడు. వెంటనే బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా సీఈఐఆర్ అనే యాప్ ద్వారా ఫోన్ ని కనిపెట్టి ఫోన్ వాడుతున్నటువంటి వ్యక్తి నుంచి ఫోన్ రికవరీ చేసి శుక్రవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు బాధితునికి ఫోన్ అప్పగించారు. అదేవిధంగా 2023 సంవత్సరం డిసెంబర్ 4వ తేదీన ఆర్టీసీ మహిళా ఉద్యోగి దిరావత్ భారతి బస్టాండ్లో డ్యూటీలో ఉండగా తన సెల్‌ఫోన్ పోగొట్టుకున్నారు. ఆమె ఫోన్ రికవరీ చేసి బాధితురాలి బంధువైన పి.రవికి ఫోను అప్పగించారు. ఈ సందర్భంగా పోయిన ఫోన్లను వెతికి బాధితులకు అప్పగించినే ఎస్సై రామ్మూర్తికి, ఐడి పార్టీ హేమునాయక్‌కు బాధితులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండల పరిధిలో ఇప్పటివరకు 40 ఫోన్లకు పైగా రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్టు తెలిపారు.

దేశం మతత్వ పార్టీ బీజేపీ పారదోలాలి



• మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-నల్లగొండడెస్క్

దేశం నుండి మతత్వ బీజేపీని పారదోలాలని మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.అయన ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం లోక్‌సభ ఆభ్యరి రఘువీర్‌రెడ్డితో కలిసి మేళ్లచెరువు మండలకేంద్రంలో జరిగిన సభలో అయన మాట్లాడారు. బీజేపీ కేవలం రాముడు పేరు చెప్పి రాజకీయం చేస్తుంది తప్ప ప్రజలకు ఆవసరమైన అభివృద్ధి మీద దృష్టి లేదన్నారు.తెలంగాణ కేసీఆర్, దేశంలో మోడీ ఇద్దరు ఒక్కటేనని, వాళ్లకు ప్రజా పరిపాలన చేయడం రాదన్నారు.అనంతరం రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ బీజేపీకి,బీఆర్‌ఎస్‌కు ఎందుకు ఓటు వేయొద్దో ప్రజలకు వివరించారు. ఈ సభలో జానారెడ్డి ,సాముల శివారెడ్డి,కాకునూరి భాస్కర్‌రెడ్డి, కొట్టే సైదేశ్వర్‌రావు, శాగంరెడ్డి గోవిందరెడ్డి, రామకృష్ణారెడ్డి, రామచంద్రయ్య, సుంకరబోయిన చందర్‌రావు, సీపీఐ మండల కార్యదర్శి వట్టెపుసైదులు, గుండు సైదులు, మేడిపల్లి అశోక్, వెంకట్‌రెడ్డి,కమతం శ్రీను, అంజి పాల్గొన్నారు.

నవతెలంగాణ

సూర్యాపేట

2

శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

జహంగీర్ గెలిపించాలనికోరుతూ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-మద్దిరాల

సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గెలుపు కోరుతూ మండలకేంద్రంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి ఆధ్వర్యంలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేశారు ఈ కార్యక్రమంలో సీఐటీయూ రాష్ట్ర నాయకులు మధు, సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వేల్పుల వెంకన్న, మండల కార్యదర్శి కల్లేపల్లి భాస్కర్ ,నాయకులు లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



కులం,మతం పేర ఓట్లడిగే వారిని ఓడించండి

• త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటు వేసి గెలిపించండి

• సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు మల్లు లక్ష్మీ

నవతెలంగాణ-అర్వపల్లి

పార్లమెంట్ ఎన్నికలలో కులాలు, మతాలపేర ఓట్లు అడుగుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు.మండలంలోని తిమ్మాపురం గ్రామంలో ఉపాధిహామీ కార్మికులతో ఇంటింటికి తిరిగి శుక్రవారం ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె త్యాగాల చరిత్ర గలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్ మాట్లాడుతూ భారతదేశానికి తలమానికంగా ఉన్న రాజ్యాంగాన్ని తొలగించాలని, రిజర్వేషన్లు తీసివేయాలని మోడీ ప్రభుత్వం చూస్తుందన్నారు. అనేక సందర్భాల్లో మంత్రులు బహిరంగంగా రాజ్యాంగాన్ని తొలగిస్తాం, రిజర్వేషన్లు తొలగిస్తామని ప్రకటనలు చేయడాన్ని ప్రజలు గమనించాలన్నారు. అలాంటివారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అలవి గాని హామీలిచ్చి ఎన్నికల్లో లబ్ది పొంది అధికారంలోకి వచ్చిన పార్టీలు వాగ్దానాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలన్నారు.లేని పక్షంలో వారి నిజస్వరూపం బయటపడే రోజు వస్తుందని పేర్కొన్నారు.ఎన్నికలలో కోట్లాది రూపాయల ఖర్చుపెట్టి పదవులను పొంది పదవులచే కాంట్రాక్టుల ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించుకోవడానికి రాజకీయాలను వ్యాపారాలుగా మలుచుకోవడం జరుగుతుందన్నారు.అలాంటి వాటిని నిశితంగా ప్రజలు గమనించాలని కోరారు. పేదల కు నేటికీ సరియైన ఇండ్లు లేవని రోడ్లు లేవని అనేక ఇబ్బందులకు గురవుతున్న పరిస్థితులు ప్రజలు తెలిపారన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు చెరుకు ఏకలక్ష్మి,సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వీరబోయిన రవి,ధనియాకుల శ్రీకాంత్, కొప్పుల రజిత, మాజీ మండల కార్యదర్శి ఎల్లావుల ఐలయ్య, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శ బానోత్ వినోద్ కుమార్, గ్రామ కార్యదర్శి మద్ది రాజయ్య, కార్మిక సంఘం నాయకులు శంకర్, వెంకన్న, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్,వెంకటయ్య, యాదగిరి ,ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలి

సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు మల్లులక్ష్మీ

తిరుమలగిరి : పార్లమెంట్ ఎన్నికల్లో మతోన్మాద బీజేపీని ఓడించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు మల్లు లక్ష్మీ పిలుపునిచ్చారు. మండలపరిధిలోని వెలిశాల గ్రామంలో నిర్వహించిన సిపిఎం గ్రామ శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ భువనగిరి పార్లమెంటు నియోజకవర్గం అభివృద్ధి కావాలంటే ఎండి జహంగీర్ గెలుపు ద్వారానే సాధ్యం అవుతుందన్నారు. బీజేపీ పదేండ్లకాలంలో ప్రజలు చెమటోర్చి సంపాదించిన డబ్బును జీఎస్టీ పేరుతో పన్నులరూపంలో వచ్చిన సంపదను కొద్దిమంది పెట్టుబడుదారులకు కట్టబెడుతూ బడాపెట్టుబడిదారులకు వేలకోట్ల రూపాయలు బ్యాంకుల్లో అప్పులు రద్దు చేశారన్నారు.ప్రభుత్వ సెక్టార్‌కు సంబంధించిన సంస్థలను ప్రయివేటీకరణ చేస్తున్నారని తెలిపారు.ప్రయివేటీకరణలో రిజర్వేషన్లు రద్దవుతాయని, కింది స్థాయి ప్రజలకు ఉద్యోగ అవకాశాల్లేకుండా పోతాయని తెలిపారు.పార్లమెంట్‌లో 400 సీట్లు గెలిస్తే రాజ్యాంగాన్ని మార్చి ఆలోచనలో బీజేపీ ప్రభుత్వం ఉందన్నారు.

సీపీఐ(ఎం)లో చేరిక

తిరుమలగిరి మండలం వెలిశాల గ్రామానికి చెందిన వారు వివిధ పార్టీలకు రాజీనామా చేసి చిత్తలూరి నర్సయ్య, ఏపూరి రామ్మూర్తి, దుప్పటి రాజు తదితరులు సీపీఐ(ఎం),ప్రజాసంఘాల్లో చేరారు.వారిని సీపీఐ(ఎం) నాయకులు పార్టీలోకి ఆహ్వానించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు, మండల కన్వీనర్ గుమ్మడవెల్లిఉప్పలయ్య, జిల్లా కమిటీ సభ్యురాలు కొప్పుల రజిత, మండల కమిటీ సభ్యులు కడారి లింగయ్య,వనంసోమయ్య, శాఖా కార్యదర్శి దూపటి రాములు, తదితరులు పాల్గొన్నారు.



అర్వపల్లిలో...



తిరుమలగిరిలో...

సహకార సంఘం అభివృద్ధికి కృషి చేయాలి

కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-కోదాడరూరల్

సహకార సంఘం అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోదాడ పీఏసీఎస్ చైర్మెన్ ఓరుగంటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.శుక్రవారం పట్టణంలోని పీఏసీఎస్ కార్యాలయంలో లబ్దిదారులకు చెక్కులు అందజేసి మాట్లాడారు.క్రాప్‌లోన్ తీసుకున్న రైతులకు ఇఫ్కో ఇన్సూరెన్స్ జేపీఏపీ జనతా ఇన్సూరెన్స్ ద్వారా క్రాప్‌లోన్ తీసుకున్న సభ్యుడు ప్రమాదవశాత్తు మరణించిన ఒక లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ రూపంలో అందిస్తామన్నారు.సహకార సంఘం నందు సభ్యులు ఎవరైనా కూడా యాక్సిడెంటల్‌గా మరణించిన వారికి లక్ష రూపాయల చెక్కు అందజేస్తామన్నారు.మండలపరిధిలోని తొగర్రాయి గ్రామ వాస్తవ్యులు వట్టికూటి శ్రీను తండ్రి సోమయ్య గతేడాది మే నెల13వ తేదీన తాడిచెట్టుపై నుండి కింద పడి మృతి చెందాడన్నారు.కాగా మృతుని భార్య ఉపేంద్రకు రూ.లక్ష చెక్కు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్ ప్రభాకర్‌రావు,జాబిశెట్టి చంద్రమౌళి, సీఈఓ వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.

గీత కార్మికుడికి తీవ్రగాయాలు



నవతెలంగాణ-మద్దిరాల

తాటిచెట్టు పైనుండి కింద పడి వ్యక్తికి తీవ్రగాయాలైన సంఘటన మండలంలోని కుక్కడం గ్రామంలో శుక్రవారం ఉదయం చోటు చేసుకుంది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన తంతేనపల్లి నాగయ్య (42) వృత్తి రీత్యా గీత కార్మికుడు రోజు వారీ లాగే తన తాటిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు కాలు జారి చెట్టుపైనుండి కింద పడి తీవ్రగాయాలయ్యాయి.క్షతగాత్రున్ని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఆస్పత్రికి తరలించారు.

అభివృద్ధి అంటే కేసీఆర్ సర్కార్‌దే

నవతెలంగాణ-సూర్యాపేట



అభివృద్ధి అంటే కేసీఆర్ సర్కారుదేనని,తెలంగాణ ప్రజల ప్రయోజనాలను ఎల్లప్పుడూ కాపాడేది కేసీఆరే అని మాజీ మంత్రి, శాసన సభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి సతీమణి సునీత జగదీశ్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి కంచర్లకృష్ణారెడ్డికి మద్దతుగా శుక్రవారం పట్టణంలో గడపగడప ప్రచారానికి శ్రీకారం చుట్టారు.ఆరు గ్యారెంటీలంటూ మభ్యపెట్టి ప్రజలను కాంగ్రెస్ నిలువునా ముంచిందన్నారు. కల్యాణలక్ష్మీ ద్వారా ఆడపడుచులకు ఇస్తామన్న తులం బంగారం ఏమైందని ప్రశ్నించారు. పెంచుతామన్న పెన్షన్ లు ఎక్కడికి పోయాయని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌ను నమ్మొద్దు.. బీజేపీ మాయలో పడద్దని ప్రజలకు సూచించారు.తెలంగాణకు కేసీఆరే శ్రీరామరక్ష అన్నారు.ఎన్నికలలో బీఆర్ఎస్ తరపున.. మీ పక్షాన ప్రశ్నించే గొంతుకగా కంచర్ల కృష్ణారెడ్డికి అవకాశమివ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, నాయకులు నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, లవకుశ, జాని, కక్కిరేణి నాగయ్య, గోపి గోఫ్ పాల్గొన్నారు.

భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరడం ఖాయం

• మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి



భువనగిరి కోటపై గులాబీ జెండా ఎగరడం ఖాయమని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలు రెండు ఒక్కటేనని మాజీమంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని సిరిఫంక్షన్ హాల్‌లో భువనగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ గెలుపుకై మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గాదరి కిశోర్‌కుమార్ అధ్యక్షతన నిర్వహించిన భువనగిరి పార్లమెంట్ సన్నాహక సమావేశంలో పాల్గొని మాట్లాడారు.కేసీఆర్‌కు పెరుగుతున్న ఆదరణతో బీఆర్ఎస్ గ్రాఫ్ పెరుగుతుందనే దురుద్దేశంతోనే కేసీఆర్ ప్రచారానికి నిషేధం విధించేలా కాంగ్రెస్ కుట్ర చేసిందన్నారు.కేసీఆర్ మొదలుపెట్టిన బస్సు యాత్రతో రేవంత్‌రెడ్డికి వణుకుడు మొదలైందని పేర్కొన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని బొంద పెట్టడానికి సిద్ధంగా ఉన్నారని స్పష్టం చేశారు.రాష్ట్రానికి మోడీతో ఒరిగిందేమీ లేదని,చోటా బాయ్,బడాబాయ్‌లు ఇద్దరూ ఒక్కటేనని,లోపాకార ఒప్పందంతోనే రెండు పార్టీలు కొన్నిచోట్ల పోటీ చేస్తున్నాయని విమర్శించారు.రేవంత్, మోడీలు కలిసి ప్రజా సమస్యలను పక్క దారి పట్టిస్తున్నారన్నారు.ఈ సమావేశంలో భువనగిరి బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్, జెడ్పీ చైర్‌పర్సన్ గుజ్జ దీపిక యుగంధర్‌రావు, భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య నాయకులు గుండగాని రాములుగౌడ్, తునికి సాయిలుగౌడ్, దుర్గయ్య, దొంగరిశ్రీనివాస్ పాల్గొన్నారు.

బీజేపీ,బీఆర్‌ఎస్‌లను ఓడించాలి

నవతెలంగాణ-మఠంపల్లి

రానున్న ఎంపీ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్‌ఎస్‌లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు భూక్యా పాండునాయక్, మండల కార్యదర్శి మాలోత్ బాలునాయక్ కోరారు.శుక్రవారం వారు విలేకర్లతో మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులపై పన్నుల మీద పన్నులు వేసి కార్పొరేట్లకు దేశ సంపదను దోచిపెడుతుందని విమర్శించారు.దేశంలో మూడోసారి అధికారంలోకొస్తే రాజ్యాంగాన్ని మార్చివేస్తుందని విమర్శించారు.రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని అమలు చేస్తుందన్నారు.అందుకే సీపీఐ(ఎం),సీపీఐ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈసమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు ఎస్.జగన్మోహన్‌రెడ్డి, కమిటీ సభ్యులు సయ్యద్ రస్‌మియా, జాల తిరుపతయ్య వెంకట్‌రెడ్డి,కంటు కోటయ్య,చల్ల లింగయ్య,పొడి చెట్టు రాము, చారి, హరియా, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ఇంటింటా ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

ఎమ్మెల్యే మందుల సామేలు ఆదేశానుసారం తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని 14 వ వార్డు ఇన్‌చార్జి ఫత్తేపురం సుధాకర్ ఆధ్వర్యంలో శుక్రవారం 14వ వార్డు బీసీ కాలనీలో కాంగ్రెస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్‌రెడ్డి హస్తం గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతూ ఇంటింటా ప్రచారం చేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ఫత్తేపురం చందు, బోడ రాజేష్, అఖిల్, లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

నేను ఓటు వేస్తాను..మరి మీరు..

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన సెల్ఫీ కేంద్రంలో "నేను ఓటు వేస్తాను ఎందుకంటే నేను ఇండియాను ప్రేమిస్తాను" అనే నినాదంతో ఏర్పాటుచేసిన సెల్ఫీ కేంద్రంలో శుక్రవారం జనరల్ అబ్జర్వర్ మనోజ్‌కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ ఐఏఎస్, జిల్లా కలెక్టర్ ఎస్ వెంకట్రావు, ఎస్పీ రాహుల్‌హెగ్డే ఫొటో దిగారు. ఈ సందర్భంగా ఓటు ప్రాధాన్యత అందరూ గుర్తించాలని, అందరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో అదనపుకలెక్టర్ రెవెన్యూ బీఎస్ లత, కలెక్టరేట్ ఏఓ మధుసూదన్‌రెడ్డి, ఎన్నికల సూపర్డేంట్ శ్రీనివాసరాజు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల నిర్వహణ సిబ్బందికి మెరుగైన శిక్షణ ఇవ్వాలి

• ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, సాధారణ పరిశీలకులు

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

జిల్లాలో లోక్‌సభ ఎన్నికలు సజావుగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు సిబ్బందికి నాణ్యమైన శిక్షణ అందించాలని 13- నల్గొండ పార్లమెంట్ నియోజకవర్గ సాధారణ పరిశీలకులు మనోజ్ కుమార్ మాణిక్‌రావు సూర్యవంశీ అన్నారు. శుక్రవారం ఎస్‌వీఇంజనీరింగ్ కళాశాలలో ఎన్నికల సిబ్బందికి ఇస్తున్న శిక్షణాకార్యక్రమంలో పాల్గొని శిక్షణ తీరును, పోస్టల్ ఓటింగ్ సెంటర్ అలాగే డీఆర్‌సీ సెంటర్ ను పరిశీలించారు. తదుపరి రామలింగేశ్వర థియేటర్ వద్ద హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్న తీరును ఆయన పరిశీలించారు.జిల్లాలో లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో చేసిన ఏర్పాట్లు అన్ని అద్భుతంగా ఉన్నాయని జిల్లా యంత్రాంగాన్ని అభినందించారు.అంతకుముందు కొత్త మార్కెట్ యార్డులో గల స్ట్రాంగ్‌రూమ్‌ను కలెక్టర్ ఎస్.వెంకట్రావ్, ఎస్పీ రాహుల్‌హెగ్డేలతో కలిసి పరిశీలించి పోలింగ్ యంత్రాల వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేశ్వర్‌రావు, ఆర్డీఓ వేణుమాధవ్, తహసీల్దార్ శ్యామ్‌సుందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్మిక వ్యతిరేక,మతోన్మాద బీజేపీని ఓడించండి

• సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్యాణం వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-సూర్యాపేట

దేశవ్యాప్తంగా 13 వ తేదీన జరిగే 18వ లోకసభ ఎన్నికల్లో కార్మిక, ప్రజా వ్యతిరేక, మతన్మాద బీజేపీని ఓడించాలని సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షులు కల్యాణం వెంకటేశ్వరావు పిలుపునిచ్చారు.'పార్లమెంట్ ఎన్నికలు-కార్మికుల కర్తవ్యం' అనే అంశంపై శుక్రవారం స్థానిక ఎంవీఎన్ భవన్‌లో జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు అధ్యక్షతన నిర్వహించిన జిల్లా సదస్సులో ఆయన మాట్లాడారు. బీజేపీ 2014లో దేశం లో అధికారంలోకొచ్చిన తర్వాత కార్మికవర్గం, హక్కులపై దాడి పెరిగిందన్నారు.పోరాడి సాధించిన 44 కేంద్ర కార్మికచట్టాల్లో 29 చట్టాలను రద్దు చేసిందన్నారు. నాలుగులేబర్‌కోడ్‌లను కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా తీసుకొచ్చిందన్నారు. అసంఘటిత రంగంలో పని చేసే కార్మికులకు చెందిన అనేక సంక్షేమ స్కీమ్‌లను రద్దు చేసిందని ధ్వజమెత్తారు.ఐసీడీఎస్, మధ్యాహ్న భోజనం, ఉపాధి హామీ, నేషనల్ హెల్త్ మిషన్, సర్వశిక్ష అభియాన్ రంగాలకు కేంద్ర బడ్జెట్‌లో కోతలు భారీగా విధించిందని పేర్కొన్నారు.బీజేపీ పదేండ్ల కాలంలో ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని మోసం చేసిందన్నారు.ప్రభుత్వరంగ సంస్థలను పూర్తిగా నిర్వీర్యం చేసి ప్రయివేట్ వారికి కట్టబెట్టేందుకు తీవ్రంగా ప్రయత్నం చేసిందని తెలిపారు.మేకిన్ ఇండియా, భేటీ బచ్చావో, భేటీ పడావో, విదేశీ బ్యాంకుల్లో ఉన్న నల్లధనం వెనక్కి తెచ్చి ప్రతి ఒక్కరికీ 15లక్షలు వ్యక్తిగత ఖాతాల్లో జమ చేస్తానని వాగ్దానం చేసి విస్మరించిందని విమర్శించారు. నాలుగు వందల పార్లమెంటు సీట్లు బీజేపీకి ఇస్తే రాజ్యాంగాన్ని మార్చుతానని చెప్పడం చూస్తే రానున్న కాలంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని మార్చే ప్రయత్నం మోడీ చేస్తాడని విమర్శించారు.ఈ దేశాన్ని ఒకే మతం, ఒకే జాతి, ఒకే పన్ను ఒకే భాష ఉండాలని బీజేపీ కుట్ర చేస్తుందన్నిని విమర్శించారు.దేశంలో ఇవ్వే చివరి ఎన్నికలు మాత్రమేనని చెప్పే బీజేపీకి చివరి ఎన్నికలే కావాలన్నారు.ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు శీలంశ్రీను, జిల్లా సహాయకార్యదర్శి ఎల్కసోమన్న, చెరుకు యాకలక్ష్మీ, ఎం.శేఖర్,"ఎం.ముత్యాలు, సాయికుమార్, యాతాకుల వెంకన్న, ఎల్లయ్య,వజ్జె సైదయ్య, ధనియాకుల శ్రీను, బత్తులసుధాకర్,దశరథ, జెల్లికృష్ణ, విజయ, మైసయ్యగౌడ్, దాసు, ఎల్లయ్య మురళి, శివ, పద్మ, ఉషా, దస్తగిరి, వెంకన్న, ఆంజనేయులు, విజయ, రమణ, స్వర్ణలత తదితరులు పాల్గొన్నారు.



భవిష్యత్‌అంతా కాంగ్రెస్‌దే

నవతెలంగాణ-తిరుమలగిరి



భవిష్యత్ అంతా కాంగ్రెస్‌దేనని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.తిరుమలగిరి మండలకేంద్రంలో కాంగ్రెస్ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం తిరుమలగిరి పీఏసీఎస్ చైర్మెన్ పాలేపు చంద్రశేఖర్, డీసీసీబీ, డీసీఎంఎస్, ఉమ్మడి జిల్లా డైరెక్టర్, తుంగతుర్తి పీఏసీఎస్ చైర్మెన్ గుడిపాటి సైదులు,వెంపటి గ్రామానికి చెందిన విక్రమ్‌రెడ్డి కూతురు ఝాన్సీ రాజిరెడ్డి బీఆర్ఎస్, బీజేపీలకు రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమన్నారు.రేవంత్‌రెడ్డి సారథ్యంలో రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు.పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్, నాయకులు గుడిపాటి నర్సయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఎలిసోజు నరేష్, జిల్లా నాయకులు సుంకరిజనార్దన్, మూల అశోక్‌రెడ్డి, కొండల్‌రెడ్డి, మీడియా ఇన్‌చార్జి కందుకూరి లక్ష్మయ్య, నాయకులు పేరాల వీరేష్ తిరుమణి యాదగిరి, కృష్ణానాయక్, దానియేల్ పాల్గొన్నారు.

ఆరు గ్యారంటీలు అమలు చేయడంలో కాంగ్రెస్ విఫలం

నవతెలంగాణ-మద్దిరాల

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడిచిన కాంగ్రెస్ మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలు అమలు చేయడంలో విఫలమైందని బీఆర్ఎస్ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి కామ్య మల్లేష్ యాదవ్, మాజీ తుంగతుర్తి శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ అమలు కానీ హామీలు ఇచ్చి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మాయమాటలు విని గోసపడొద్దన్నారు.ఎన్నికలసమయంలో ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయలేదని కాంగ్రెస్‌కు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని కోరారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బూడిదభిక్షమయ్యగౌడ్, భువనగిరి జెడ్పీ చైర్మెన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, సూర్యాపేట జెడ్పీ చైర్మెన్ గుజ్జ దీపిక యుగంధర్ రావు, మండల పార్టీ అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్, వైస్‌ఎంపీపీ శ్రీరామ్‌రెడ్డి, మల్లు కపోతంరెడ్డి,రవీందర్‌రావు, కోడి శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

విద్యార్థులు పరిశోధనాత్మకరంగాల వైపు దృష్టి సారించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

విద్యార్థులు పరిశోధనాత్మక రంగాల వైపు దృష్టి సారించాలని జేఎన్టీయూ జగిత్యాల ప్రొఫెసర్ సురేష్‌కుమార్ అన్నారు. పట్టణంలోని కిట్స్ మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన టెక్నోఫెస్ట్‌లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని జ్యోతి ప్రజలన చేసి టెక్నో ఫెస్ట్‌ను ప్రారంభించి మాట్లాడారు.ఫెస్ట్‌లో భాగస్వాములైన విద్యార్థుల ప్రతిభాపాటవాలు పెంపొందుతాయన్నారు.విద్యార్థుల శక్తి సామర్థ్యాలు పెరుగుతాయన్నారు.విద్యార్థులు పరిశోధనాత్మకరంగాల వైపు దృష్టి సారించాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ గాంధీ మాట్లాడుతూ నేడు కృత్రిమ మేధ, బిగ్‌డేటా ఆటోమేషన్ వంటి అంశాలు నేటి సాంకేతికతను ప్రభావితం చేస్తున్నాయని విద్యార్థులు వీటిపై నైపుణ్యతను పెంచుకోవాలన్నారు.కళాశాల అకాడమిక్ అడ్వయిజర్ పోతుగంటి నాగేశ్వరరావు, అకాడమిక్ అడ్వయిజర్ డాక్టర్ సీహెచ్.నాగార్జున్‌రావు మాట్లాడుతూ కళాశాల యాజమాన్యం విద్యార్థులకు కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలకు చేరుకోవాలన్నారు. ఉభయరాష్ట్రాల పరిధిలో టెక్నోఫెస్టు కోదాడలో నిర్వహించడం కిట్స్ కళాకారులకు గర్వకారణమన్నారు. కాగా కళాశాలలో నిర్వహించిన ఫెస్ట్‌కు ఉభయ రాష్ట్రాల నుండి వివిధ కళాశాలకు చెందిన విద్యార్థినులు భారీగా హాజరయ్యారు. ఫెస్ట్‌ల పేపర్ పోస్టర్ ప్రజెంటేషన్ ప్రాజెక్టు ఎక్స్‌పో టెక్నికల్ క్విజ్ పోటీల్లో విద్యార్థినులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థినుల ఆధ్వర్యంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో ఏవో కృష్ణారావు, టెక్నికల్ ఫెస్ట్ కన్వీనర్లు డాక్టర్ ఎండి ఎజాజ్, నరేష్‌రెడ్డి,కళాశాల హెచ్ఓడీలు రమేష్, స్రవంతి, జనార్దన్, అధ్యాపకులు పాల్గొన్నారు.



సబ్‌కోర్టుకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలి

నవతెలంగాణ-కోదాడరూరల్

మంజూరైన నూతన కోర్టు భవన నిర్మాణ పనులు, పైలెట్ ప్రాజెక్టు కింద మంజూరైన మరుగుదొడ్ల నిర్మాణం పనులు సబ్ కోర్టుకు కావాల్సిన కనీస సదుపాయాలు కల్పించాలని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షులు ఎస్ఆర్‌కె మూర్తి శుక్రవారం సూర్యాపేట జిల్లా కోర్టులో జిల్లా జడ్జి గోవర్ధన్‌రెడ్డి అదనపు జడ్జి శ్యామశ్రీలకు శుక్రవారం విజ్ఞప్తి చేశారు.అదనపు కోర్టులు రావడంతో కక్షిదారులకు మెరుగైన సేవలు అందుతున్నాయని తెలిపారు. సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధానకార్యదర్శి చింతకుంట్ల రామిరెడ్డి, సరికొండ హనుమంతరాజు, కోదూరి వెంకటేశ్వరరావు, మంద వెంకటేశ్వర్లు, దొడ్డ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎం గోడౌన్‌ను పరిశీలించిన అబ్జర్వర్

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని బాలాజీనగర్‌లో వున్న ఈవీఎం గోడౌన్ పరిశీలించిన అబ్జర్వర్ మనోజ్‌కుమార్ మాణిక్యరావు సూర్యవంశీ ఐఏఎస్ శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు.వారి వెంట ఆర్డీవో సూర్యనారాయణ, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా ఫర్హీన్ కౌసర్

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి జూనియర్ సివిల్ జడ్జిగా ఫర్హీన్ కౌసర్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఆమె గతంలో హైదరాబాదులోని సిటీ సివిల్ కోర్టులో పనిచేస్తూ బదిలీపై తుంగతుర్తికి వచ్చారు.ఈ మేరకు బార్ అసోసియేషన్,పోలీస్ సిబ్బంది ఆధ్వర్యంలో ఆమెకు ఘనస్వాగతం పలికారు.ఈ సందర్భంగా సివిల్ జడ్జి మాట్లాడుతూ మహిళలకు చట్టాలపై అవగాహన అవసరమని, నేడు కేసుల్లో మహిళలు అత్యధికంగా కోర్టుకు వస్తున్నారని తెలిపారు. మహిళలకు చట్టాల మీద అవగాహన కలగాలంటే చదువే ఏకైక మార్గం అన్నారు.పట్టుదలతో ఒక లక్ష్యాన్ని ఎంచుకుంటే ఉన్నత శిఖరాలు చేరడం కష్టమేమీ కాదన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే మంచిఫలితాలు వస్తాయన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి సత్యనారాయణ,తుంగతుర్తి సర్కిల్ సీఐశ్రీనునాయక్, తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు ,మద్దిరాల ఎస్సై మధునాయుడు,నూతనకల్ ఎస్సై సైదులు పుష్పగుచ్ఛం శాలువాతో సత్కరించి స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రమావత్ పుల్‌సింగ్‌నాయక్,జాయింట్ సెక్రెటరీ రవికుమార్, కోశాధికారి బానోత్ ప్రతాప్, కార్యవర్గ సభ్యులు వంగాలనాగరాజు,అనిల్‌కుమార్,న్యాయవాదులు జిల్లాకుమారస్వామి,కారింగులవెంకటేశ్వర్లు, కుంభం రణధీర్, హరిచరణ్, జిలకర చంద్రమౌళి,బానోత్ సతీష్,రాజారాం పులిచర్లశ్రీనివాస్, ఓర్సు రాజు, నక్కలసురేందర్,అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఎన్ శ్రీలత, కోర్టు సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



రఘువీర్ రెడ్డి 5 లక్షల మెజారిటీతో గెలవడం ఖాయం

నవతెలంగాణ-చిలుకూరు

రఘువీర్ రెడ్డి 5 లక్షల మెజార్టీతో గెలవడం ఖాయమని నలగొండ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్‌చార్జి, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నిర్వహించిన కాంగ్రెస్,సీపీఐ(ఎం),సీపీఐ,టీడీపీల మండల సమావేశంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.దేశంలోనే కాంగ్రెస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని ఎక్కువ మెజార్టీతో గెలిపించి పార్లమెంట్‌కు పంపిస్తానని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గస్థాయిలో బూత్ లెవల్లో ఎవరు ఎక్కువ మెజార్టీ తీసుకొస్తే వారికి నిధులు నియామకాల్లో ఎక్కువ అవకాశం కల్పిస్తానన్నారు. కుందూరు జానారెడ్డి కోదాడ ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి, మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు మాట్లాడుతూ ఎమ్మెల్యే ఎలక్షన్ లో వచ్చిన మెజార్టీ కంటే ఎక్కువ మెజార్టీ తీసుకువస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి మాట్లాడుతూ తనను గెలిపిస్తే నల్లగొండ పార్లమెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి అంటే ఏంటో చేసి చూపిస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బట్టు శ్రీహరి,సీపీఐ సీనియర్ నాయకులు దొడ్డ నారాయణరావు,సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు గన్న చంద్రశేఖర్,సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు,సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మేదరమెట్ల వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వేనేపల్లి వెంకటేశ్వరరావు,మండలకార్యదర్శి నాగటి రాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జే.నర్సింహారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు కీత వెంకటేశ్వర్లు,మండల కార్యదర్శి హనుమంతరావు,మాజీ ఎంపీపీలు బొలిశెట్టి నాగేంద్రబాబు, బజ్జూరు వెంకటరెడ్డి,వట్టికూటి నాగయ్య ఎడవల్లి పుల్లారావు,ఎస్‌కె.సొందుమియా, సీపీఐ మండల కార్యదర్శి మండవ వెంకటేశ్వర్లు,ఎస్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు బట్టు అమ్మనాయక్,బట్టు కృష్ణ పాల్గొన్నారు.



'బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి మల్లేశ్ గెలుపు కోసం కృషి'

నవతెలంగాణ-నూతనకల్

బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ క్యామ మల్లేష్ గెలుపు కోసం కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని ఎన్నికల ప్రచారంలో భాగంగా నిర్వహించిన ర్యాలీలో ఆయన పాల్గొని మాట్లాడారు.కేసీఆర్ ప్రభుత్వంలో ప్రజలకు జరిగిన మేలును,వారు అందించిన సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవాలన్నారు. కొంత మంది నాయకులు,కార్యకర్తలు స్వార్థానికి వెళ్లి, తల్లిలాంటి పార్టీని మారుతున్నారని,మారడం పార్టీకి జరిగే నష్టమేమీ లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్ బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్‌యాదవ్, మండల పార్టీ అధ్యక్షుడు మున్న మల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శి బత్తుల సాయిల్‌గౌడ్, వైస్‌ఎంపీపీ జక్కి పరమేష్,మండల నాయకులు గాజుల తిరుమల్‌రావు, ఎర్రపహాడ్ ఎంపీటీసీ గాడుదుల రజిత లింగరాజు, మాజీ సర్పంచులు చూడిలింగారెడ్డి, కొంపెల్లిరాంరెడ్డి, కొచ్చర్ల బాబు నాయకులు బిక్కి బుచ్చయ్య, పులుసు లింగమల్లు , బత్తుల విద్యాసాగర్ విజయకుమార్,వెంకన్న, వీరుయాదవ్, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | మే 04, 2024 | www.navatelangana.com

తీన్మార్ మల్లన్నకు ఎమ్మెల్యే బీర్ల శుభాకాంక్షలు



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ఉమ్మడి నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాల పట్టా బద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాగంగా, పట్టభద్రులు ఎన్నికకు కాంగ్రెస్ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు శుక్రవారం నామినేషన్ దాఖలు చేస్తున్న సందర్భం పురస్కరించుకొని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, బీర్ల శంకర్‌లు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో పట్టభద్రుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ అభ్యర్థిగా తీన్మార్ మల్లన్నను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బీజనా భాస్కర్ తీన్మార్ మల్లన్నకు శుభాకాంక్షలు తెలిపారు.

ఎమ్మెల్సీ నామినేషన్‌కు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

నవతెలంగాణ-ఆలేరుటౌన్

నల్లగొండ, వరంగల్, ఖమ్మం జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ తరపున రాష్ట్ర ప్రభుత్వ వైపు ఆలేరు ఎమ్మెల్యే బీర్లు ఐలయ్యతో కలిసి తిన్మార్ మల్లన్న నామినేషన్ వేయడానికి నల్లగొండకు వెళ్ళగా ఆయనతోపాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు భారీగా తరలి వెళ్లారు. భారీ కాన్వాయ్‌తో నామినేషన్ దాఖలుకు వెళ్లగా వాహనాలు బారులు తీరాయి. అంతకుముందు వరంగల్, ఖమ్మం, నల్లగొండ, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న నామినేషన్ దాఖలులో భాగంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య తో కలిసి యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని నామినేషన్ వేయడానికి వెళ్లారు. ప్రభుత్వ విప్‌ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఆధ్వర్యంలో ఆలేరు నియోజకవర్గం నుండి పెద్ద ఎత్తున్న కార్యకర్తలు తరలివెళ్లారు.

నీరా.. నీరసమేనా ?

- ప్రారంభం కోసం గీత కార్మికుల ఎదురుచూపులు
- పట్టించుకోని ప్రభుత్వాలు
- 1993లో ఒకసారి, 2022 లోను అదే పరిస్థితి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

యాదాద్రి భువనగిరి జిల్లాలో భువనగిరి మండలం నందనం గ్రామంలో సుమారు 8 కోట్ల రూపాయలతో నీరా శుద్ధి కేంద్రం ప్లాంటు, సేకరణ కేంద్రాల కోసం అప్పటి టీఆర్ఎస్ ప్రభుత్వం మంజూరు చేసింది. నీరా ప్లాంట్లను నెలకొల్పి ఆర్థిక చేయూతను అందించేందుకు ప్రభుత్వ యంత్రాంగం పనులు ప్రారంభించి, ఒక సంవత్సరం ఎనిమిది నెలలు గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదు. కాగా హైదరాబాద్‌లో నీరా పార్లర్‌ను ఏర్పాటు చేసి విక్రయాలు చేపడుతుండగా, నందనం పైలెట్ ప్రాజెక్టుతో వచ్చే సత్ఫలితాలను బట్టి రాష్ట్రవ్యాప్తంగా విస్తరించాలని అప్పటి ప్రభుత్వం భావించింది. ఈ క్రమంలోనే దశలవారీగా అన్ని జిల్లాల్లో నీరా ఉత్పత్తి, సరఫరాను విస్తరించే దిశగా ప్రభుత్వం ప్రణాళికల రూపకల్పన చేస్తుందని అందరు భావించారు. పైలెట్ ప్రాజెక్టుగా అమలుచేశాక ఫలితాలను బట్టి అన్ని జిల్లాల్లోనూ విస్తరించేందుకు అబ్కారీశాఖ చర్యలు తీసుకుంటుందని గొప్పగా చెప్పారు. కానీ ఇంతవరకు నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించకపోవడంతో గీత కార్మికుల ఆశలు అడి ఆశలుగానే మిగిలిపోయాయి.







నూతన భవనాల నిర్మాణం..

నీరాను ప్రాసెస్ చేయడానికి నూతన భవనం చేపట్టారు. ఈ భవనంలో నీరా ప్రాసెస్ చేయడానికి అవసరపడే ఆధునిక యంత్రాలతో ప్లాంటును ఏర్పాటు, నిల్వ చేసేందుకుగాను కోల్డ్ స్టోరేజీ యూనిట్లతోపాటు ఇతర తాటి ఉత్పత్తుల తయారీకి అవసరమైన పరికరాలను ఏర్పాటు చేశారు.

ఔషధ గుణాల నీరా..

ఔషధ గుణాలు కలిగిన నీరాకు దేశ, విదేశాల్లోనూ విపరీతమైన డిమాండ్ ఉంది. తాటి, ఈత చెట్లతోపాటు ఖర్జూర చెట్ల నుంచి కూడా నీరాను తయారు చేస్తారు. అయితే, తెలంగాణలో ఈత, తాటి చెట్లు మాత్రమే ఎక్కువగా ఉండడంతో వీటితోనే నీరా తయారు చేస్తున్నారు. సూర్యకాంతి పడితే కల్లుగా మారనుండడంతో తెల్లవారుజామున నాలుగున్నర నుంచే నీరాను సేకరిస్తారు. దీన్ని రెండు, మూడు గంటల్లోనే సేవించాల్సి ఉంటుంది. ఐస్ బాక్సుల్లోగానీ, ఫ్రిజ్‌లో గానీ ఉంచితే రంగు, రుచి మారకుండా ఉంటుంది. శుద్ధి చేసిన నీరాను బాటిళ్లలో నింపి శీతలీకరణ చేస్తే మూడు నుంచి ఆరు నెలల వరకు నిల్వ చేయవచ్చు. కొబ్బరి నీళ్లకంటే శ్రేష్ఠంగా ఉండే నీరు మత్తు ఇవ్వకపోగా.. ఆరోగ్య ప్రదాయినిగా అందరూ సేవించవచ్చు. కిడ్నీల్లో రాళ్లు తొలగిపోతాయని, క్యాన్సర్, నరాల బలహీనత, మధుమేహం వంటి వ్యాధులకు ఉత్తమ ఔషధమనే ప్రచారం కూడా వాడుకలో ఉంది. ఇన్ని గుణాలున్న నీరాను ఇప్పటికే అమెరికా, ఇండోనేషియా, దక్షిణాఫ్రికా, కాంబోడియా, మలేషియా, శ్రీలంక వంటి దేశాల్లో విరివిగా వినియోగిస్తున్నారు.

జిల్లాలో 324 కల్లుగీత కార్మిక సంఘాలు..

యాదాద్రి జిల్లాలో 324 వరకు కల్లు సొసైటీలు ఉండగా.. అందులో 13 వేలకు పైగా సభ్యులు ఉన్నారు. వీరిలో 70 శాతానికి పైగా సభ్యులు గీత వృత్తినే నమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఆరు లక్షలకు పైగా ఈత, తాటి చెట్లు ఉండగా.. ఇందులో తాటిచెట్లే అధికం. కల్లు గిరాకీ లేకపోవడంతో గీతకార్మికులు ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం నీరా ప్లాంటు ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవడంతో ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయన్న సంతోషంలో ఇక్కడి ప్రాంతం యువత ఎదురుచూస్తోంది.

1993లోనే తాటి ఉత్పత్తుల కేంద్రం ఏర్పాటు

ఉమ్మడి రాష్ట్రంలో 1993 సంవత్సరంలో గీత పారిశ్రామిక సహకార ఆర్థిక అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో రూ.70లక్షల అంచనా వ్యయంతో నందనం వద్ద తాటి ఉత్పత్తుల శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. తాటి కల్లుతో బెల్లం, చాక్లెట్ల వంటి తిను బండారాలను, తాటి ఆకులతో విసన కర్రలు, తాటి జెగ్గలతో బొమ్మలు, ఆట వస్తువులను, తాటి ముంజలతో నీరా, దాని నుంచి ఆయుర్వేద మందులను తయారు చేయాలన్న ఉద్దేశంతో ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. శిక్షణ ద్వారా గీత కార్మికులు, వారి కుటుంబాలకు ఉపాధి కల్పించాల్సి ఉండగా మూడు నెలల వరకు కొనసాగింది. మూడు నెలల వరకు పనులు పూర్తిస్థాయిలో ప్రారంభించక పోవడంతో నిధులు విడుదల చేయకపోవడంతో ప్లాంట్ మూత పడింది. గతంలో ప్రభుత్వం 300 మంది గీత కార్మికులను ఇతర రాష్ట్రాలకు నీరా ఉత్పత్తి కోసం అధ్యయనం, శిక్షణ కోసం పంపించారు.



ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు పని చేస్తాం: ఎక్సైజ్ శాఖ సూపరెంటెంట్ సైదులు

ప్రభుత్వ ఆదేశాల మేరకు పనిచేసి, ఆదేశాలు రాగానే నీరా ఉత్పత్తి కేంద్రాన్ని ప్రారంభించనున్నట్లు, ఇటీవల కేంద్రాన్ని ప్రారంభించి మిషనరీలను పరిశీలించినట్లు ఎక్సైజ్ శాఖ సూపరెంటెంట్ సైదులు తెలిపారు.



ప్రజా పోరాటాల సారథిని గెలిపించాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్

ప్రజా పోరాటాల సారథి, సీపీఐ(ఎం) భువనగిరి ఎంపీ అభ్యర్థి ఎండీ జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ ప్రజలను కోరారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని సంజీవ నగర్, హనుమాన్ వాడ, స్టేషన్ గడ్డ, ఆర్‌బి నగర్ ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలను సామాజికంగా, ఆర్థికంగా, సంస్కృతికంగా అణిచివేసే పాలకులపై సీపీఎం నిరంతరం పోరాడుతున్నదనిన్నారు. నియోజకవర్గంలో నెలకొన్న అనేక సమస్యలపై సీపీఎం పోరాటాలకు ప్రత్యక్షంగా నాయకత్వం వహించిందని, ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసేందుకు నిరంతరం పోరాటాలను నడుపుతున్నదనిన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని స్థానిక యువకులకు ఉపాధి కల్పించాలని పోరాటాలను చేపట్టినాము అని తెలిపారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీని ఓడించి ప్రజల సమస్యలకై అలుపెరుగని పోరాటం చేస్తున్న భువనగిరి సీపీఐ(ఎం) పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ, కోమటిరెడ్డి చంద్రారెడ్డి కొల్లుల వివేకానంద, వల్దాస్ అంజయ్య వనం రాజు, బందేల ఎల్లయ్య, చింతల శివ,రెడ్డి మల్లేష్, నాగటి మారన్న మల్లేష్, అజయ్ బాబు కొత్తలక్ష్మయ్య, గంగయ్య క్రిష్టయ్య పాల్గొన్నారు.

ప్రజల మనిషి జహంగీర్‌ను గెలిపించండి

- సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు



నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

35 ఏండ్ల నుండి ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్న సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి. జహంగీర్ ని గెలిపించాలని ఆ పార్టీ సీనియర్ నాయకులు దొంతగోని పెద్దులు అన్నారు. శుక్రవారం మండలంలోని పుట్టపాక గ్రామములో ఉపాధి కూలీల పని ప్రదేశంలో నిర్వహించిన ప్రచారంలో ఆయన మాట్లాడారు. ప్రజా సమస్యలను గుర్తించి ఎప్పటికప్పుడు ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చే వ్యక్తి అన్నారు. ఖమ్మం నుంచి పోరాటం వల్ల తీసుకొచ్చిన ఉపాధి హామీ చట్టంలో ఉపాధి పొందుతున్న కూలీలు అందరూ కమ్యూనిస్టులకు ఓట్లు వేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పుట్టపాక గ్రామ శాఖ కార్యదర్శి పిట్ట రాములు,ఉప సర్పంచ్ చంద్రశేఖర్, కార్యదర్శి పంకర్ల యాదయ, మండల కమిటీ సభ్యులు బోయిని మల్లేష్,గాజుల అంజయ్య, గాజుల మల్లయ్య, మర్రి మల్లారెడ్డి,మర్రి జంగారెడ్డి, సుక్క మారయ్య, సుక్క రవి,నల్లవెల్లి బుచ్చయ్య పాల్గొన్నారు.



ఇండియా మిషన్ విద్యార్థుల హవా

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించారని కరస్పాండెంట్ రెవరెండ్ జూడా తెలిపారు. పరీక్షా ఫలితాల్లో వి అను, 9.8, బి జోష్ణశ్రీ 9.8 సాధించగా, యాశీర్ జావిద్ 9.7 జీ.పి.ఏ 9 జీపీఏ కి 5 మంది విద్యార్థులు ,8 జీపీఏ కి 12 మంది విద్యార్థులు సాధించారనిన్నారు. 30 సంవత్సరముల నుండి అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్ది ఉన్నత స్థితికి విద్యార్థులను చేర్చామని తెలియజేశారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు సన్మానం నిర్వహించామని తెలిపారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని, విద్యార్థులు భవిష్యత్తులో మంచి లక్ష్యాల వైపు ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జర్జ్ జోసెఫ్ ,వైస్ ప్రిన్సిపాల్ ఎం. అరుణకుమారి అధ్యాపక బృందం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌తోనే ముస్లిం మైనార్టీల సంక్షేమం

- మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్



నవతెలంగాణ- భువనగిరి అర్బన్

ముస్లిం మైనార్టీల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని మాజీ మున్సిపల్ చైర్మెన్ బర్రె జహంగీర్ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ఖాజీ మహల్లాలో చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ జామ్ మజీద్, షియా మజీద్‌లలో ప్రచారం నిర్వహించి మాట్లాడారు. గతంలో డా .వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం 4శాతం రిజర్వేషన్లు ఇవ్వడం ద్వారా పేద ముస్లింలు ఎంతోమంది డాక్టర్లు, ఇంజనీర్లు, అయ్యారని అన్నారు. కేసీఆర్ బీఆర్ఎస్ ముస్లిములకు 12 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని హామీ ఇచ్చి తొమ్మిదేళ్ల ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన హామీని నెరవేర్చలేదని, బీజేపీ సైతం ముస్లిం మైనార్టీలకు తీవ్ర అన్యాయం చేస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గద్దెదించాలంటే ముస్లిం మైనార్టీ లు కాంగ్రెస్ అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండి జలీల్, ఎండి ఇఫ్తాకర్, ఎండి ముబాశేర్, ఉడత రమేష్, ఎండి బషీర్ పాల్గొన్నారు.

ఉపాధి హక్కుల సాధనకు ఏఐవైఎఫ్ నిరంతరం పోరు

నవతెలంగాణ-యాదగిరి గుట్ట



విద్య, వైద్యం, ఉపాధి హక్కుల సాధనకై ఏఐవైఎఫ్ నిరంతరం పోరు చేస్తుందని సీపీఐ జిల్లా సమితి సభ్యులు బబ్బూరి శ్రీధర్ అన్నారు. ఏఐవైఎఫ్ 65వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగ ఏర్పాటు చేసిన యువజన సంఘ జెండాను అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) మండల ప్రధాన కార్యదర్శి కంబాల వెంకటేష్ జెండా ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో యువత పాత్ర ప్రధానమైనదని అన్నారు. యువతరంలో ప్రగతిశీల, అభ్యుదయ భావాలను, దేశభక్తి, లౌకిక ప్రజాస్వామిక ఆలోచనలను, నైతిక విలువలను, మానవత్వాన్ని పాదుకొల్పడానికి ఏ ఐ వై ఎఫ్ నిరంతరం కృషి సల్పుతున్నదని అన్నారు. దేశాన్ని పట్టి పీడిస్తున్న తెల్లదొరలను తరిమింది, పాత్తిళ్ళలోనే ఎన్నో ఉద్యమ ఆటుపోట్లను ఎదుర్కొని యువజన హక్కుల సాధనకోసం, సామాజికాభివృద్ధికి పాటు పడుతూ యువజనోద్యమాల వేదికగా ముందుకు సాగుతున్నదన్నారు. ప్రజల మధ్య విభేదాలు, మత ఛాందస విధానాలకు వ్యతిరేకిస్తూ యువత ఆలోచనలు మారాలని, రాజకీయాలంటే కార్పొరేట్ శక్తుల ధన ప్రభావం కాదని ప్రజా సేవకు పాటుపడే నేటి యువత అని చాటి చెప్పే విధంగా యువజనులు ఈ ఎన్నికల్లో ఇండియా కూటమి అభ్యర్థులను దేశ వ్యాప్తంగా గెలిపించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ నాయకులు తోటకూరి శేఖర్, పాకలపాటి రాజు, పేర బోయిన మహేష్, గొప్పగాని రాజు అరుణ్, మధు పాల్గొన్నారు.



సీపీఐ(ఎం) రోడ్‌షోను జయప్రదం చేయండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి

నవతెలంగాణ-రామన్నపేట

ఈనెల 6న భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి గెలుపును కాంక్షిస్తూ రామన్నపేట మండల కేంద్రంలో నిర్వహించే రోడ్‌షోని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిస్వార్థంగా, నిరాడంబరంగా 35 ఏండ్ల నుండి ప్రజా పోరాటాలు నిర్వహిస్తున్న సీపీఐ(ఎం) అభ్యర్థి యండి జహంగీర్‌కు రామన్నపేట ప్రాంత ప్రజలు అత్యధిక ఓట్లు వేసి ఆశీర్వదించాలని ఆయన కోరారు. సాగునీరు, భూ సమస్య, విద్యా, వైద్యం అనేక సమస్యలపై ప్రజలను కూడగట్టి పోరాటం నడిపిన వ్యక్తిని పార్లమెంటుకు పంపించాలని అన్నారు. ఎండి జహంగీర్ గెలుపు పేదలకు ఎంతో పోరాటాన్ని వారి సమస్యలకు పరిష్కారం లభించుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటి సభ్యులు జల్లెల పెంటయ్య, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, నాయకులు వనం ఉపెందర్, కూరెళ్ళ నర్సింహచారి, బోయిని ఆనంద్, బల్గూరి అంజయ్య వైస్ యంపిపి నాగటి ఉపేందర్, కల్లూరి నగేష్, కందుల హనుమంతు, గన్నెబోయిన విజయభాస్కర్, బావండ్లపల్లి బాలరాజు, యండి రషీద్, తొలుపునూరి శ్రీనివాస్, వేముల సైదులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజాపేట

మండల పరిధిలోని చల్లురులో గుంటి బాలమ్మ మృతి చెందగా గురువారం ప్రజా సేవా సమితి అధ్యక్షుడు, మాటూరు శ్రీనివాస్ గౌడ్, సేవ సమితి సభ్యులు, గ్రామా పెద్దలు కుటుంబాన్ని పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. సేవ సమితి నుండి వారికి 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు మాట్లాడుతూ గ్రామం లో సేవ సమితి కార్యక్రమాలు నిర్వహిస్తూ, గ్రామాన్ని అన్నీ రంగాల్లో అభివృద్ధి కోసం సేవ సమితి ముందుంటుందని అందుకోసం తాము గ్రామానికి అన్ని విధాలుగా సేవ చేయుటకు గత 3 సంవత్సరాల కాలం నుండి అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో సేవ సమితి సభ్యులు, మరియు గ్రామ పెద్దలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు పట్టణంలోని 4వ వార్డులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ పార్టీ కార్యకర్తలు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. చేయి గుర్తుకే మన ఓటు వేయాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ గుప్త సమంతా రెడ్డి, టౌన్ కాంగ్రెస్ మత్స్యశాఖ అధ్యక్షుడు బరిగే శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకుడు, రేగోటి సురేందర్, రఘురాం పాల్గొన్నారు.

బుడిగ జంగాల కాలనీలో..

చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ పట్టణంలో మాజీ సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఆకావరం మోహనరావు, సందుల సురేష్ జంగాల కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు ఆకవరం మోహన్ రావు, సందుల సురేష్, బీజాని భాస్కర్, మత్తయ్య, మార్కు, చాగంటి కృష్ణ, సలీం పాల్గొన్నారు.

ప్రచారం తీరు మారింది గురూ..!

కనిపించని ర్యాలీలు, మైకుల హోరు
కానరాని హంగూ ఆర్భాటాలు
ఎన్నికల ఖర్చు తగ్గించుకోవడంపై దృష్టి
సోషల్ మీడియాకు అధిక ప్రాధాన్యత



నవతెలంగాణ-బొమ్మలరామారం

ఒకప్పుడు ఎన్నికలు వచ్చాయంటే ఊరూరా ర్యాలీలు, మైకుల హోరుతో ప్రచారం జోరుగా సాగేది. శాసనసభ, లోక్‌సభ స్థానాల బరిలో నిలిచిన అభ్యర్థులు కనీసం ఒక్కసారైనా ప్రతి గ్రామాన్ని చుట్టేసి వచ్చేవారు. ఇప్పుడు నియోజకవర్గ, మండల కేంద్రాల్లో ఆడపాదడపా ర్యాలీలు, కార్యకర్తల సమావేశాలకే అభ్యర్థులు, ముఖ్య నేతలు ప్రాధాన్యమిస్తున్నారు. కొన్నిచోట్ల ఉదయం పూట వాకర్స్‌ను కలిసి కాసేపు ముచ్చటిస్తున్నారు. అపార్ట్ మెంట్లు, సామాజికవర్గాల వారీగా ఆత్మీయ సమ్మేళనాలు నిర్వహిస్తున్నారు. ఇంటింటికి తిరిగి ఓటు అభ్యర్థించే బాధ్యతలను స్థానిక నాయకులు భుజానికెత్తుకుంటున్నారు.

కానరాని హంగూ ఆర్భాటాలు

ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో హంగూ ఆర్భాటాలు కనిపించడం లేదు. పోలింగ్ సమయం దగ్గర పడుతున్నా కనీసం గ్రామాలలో ప్రచారం కరువైంది. ఎండల తీవ్రత అధికంగా ఉండడంతో మండల నాయకులు సైతం పెద్దగా కాలు కదిపెందుకు అయిష్టత చూపుతున్నారు. ఎన్నికలపై గ్రామాలు, మండలాలలో రచ్చబండ చర్యలు అంతంత మాత్రంగానే జరుగుతున్నాయి.

ఆచితూచి అడుగులేస్తున్న నాయకులు

గతంలో బడే నాయకులు, ముఖ్య నాయకులు వచ్చినప్పుడు పెద్ద ఎత్తున ర్యాలీలో నిర్వహించి బలాన్ని ప్రదర్శించేవారు. ఎందుకోసం రోజు వారి కూలీలను రప్పించేవారు. ప్రచారం అనంతరం వారికి కూలీలతో పాటు భోజనం, మద్యం వంటివి పంపిణీ చేసేవారు. దీనివల్ల ఖర్చు తడిసిమోపెయ్యేది. ర్యాలీలో ఎంతమంది పాల్గొన్నారు, కండువాలు, టోపీలు, ద్విచక్రవాహనాలు, ఇతర వాహనాలు ఎన్ని ఉన్నాయి, వాటి ఇంధనం ఖర్చు తదితరాలను ఎన్నికల అధికారులు లెక్కిస్తుండడంతో వ్యయ పరిమితి దాటుతుందనే భయంతో అభ్యర్థులు వీటికి ఆసక్తి కనబరచడం లేదు. కేవలం నామమాత్రంగా దాఖలు సమయంలో మాత్రమే పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించేందుకు మొగ్గుచూపుతున్నారు.

స్మార్ట్ ప్రచారంపై దృష్టి

ప్రధాన పార్టీల అభ్యర్థులు సోషల్ మీడియా స్మార్ట్ ప్రచారంపై ఎక్కవగా దృష్టి సారిస్తున్నారు. వాట్సాప్, ఫేస్బుక్, తదితర సామాజిక మధ్యమాల ద్వారా ఓటర్లకు చేరవయ్యేందుకు యత్నిస్తున్నారు. సంక్షిప్త సందేశాలు. వాయిస్ కాల్స్‌పై ఆధారపడుతున్నారు. దినపత్రికల్లో ఆకట్టుకునే నినాదాల ప్రకటనలతో ఓటర్ల మదిని గెలుచుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నారు.

ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే జెండగే



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పార్లమెంట్ ఎన్నికలను పురస్కరించుకొని భువనగిరి, ఆలేరు అసెంబ్లీ సెగ్మెంట్లకు సంబంధించిన అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే.జెండగే తెలిపారు. భువనగిరి పార్లమెంటుకు సంబంధించి 39 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నందున రెండు అదనపు బ్యాలెట్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా శుక్రవారం కలెక్టరేటు కార్యాలయంలో అదనపు బ్యాలెట్ యూనిట్ల ర్యాండమైజేషన్ కార్యక్రమం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో నిర్వహించారు. భువనగిరి అసెంబ్లీ సెగ్మెంటుకు అదనంగా 642 బ్యాలెట్ యూనిట్లు కేటాయించారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని ఆరోరా ఇంజనీరింగ్ కాలేజీలో భద్రపరచడం జరుగుతుంది.ఆలేరు అసెంబ్లీ సెగ్మెంటుకు సంబంధించి అదనంగా 772 బ్యాలెట్ యూనిట్లు కేటాయించడం జరిగింది. ఆలేరు లోని ఇండోర్ స్టేడియంలో భద్రపరచడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టరు పి.బెన్ షాలోమ్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్యం నిలబడాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలి

- భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ-భువనగిరి

దేశంలో ప్రజాస్వామ్యం నిలబడాలంటే కాంగ్రెస్‌కు ఓటు వేయాలని భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం భువనగిరి జిల్లా కేంద్రంలో దీప్తి హోటల్లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్లమెంటు ఎన్నికలలో ప్రస్తుతం బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ మూడో స్థానంకు వెళ్లిపోవడంతో అసహనంతో తనపై లేనిపోని తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. రాహుల్ గాంధీ సంతకం ఫోర్జరీ చేస్తే తనకు కాంగ్రెస్ బీఫామ్ వస్తుందా ? అంటూ బూర నర్సయ్య గౌడ్ పై తీవ్ర విమర్శలు చేశారు. బిఆర్ఎస్ నాయకులకు తెలివి లేక తనపై ఆరోపాలు చేస్తే దాన్ని పట్టుకొని చదువుకున్న బూర నర్సయ్య గౌడ్ కనీసం విచారణ చేయకుండా ఆరోపణలు చేయడం రాజకీయ అవగాహన లేని వ్యక్తి అని విమర్శించారు. నేను తెల్ల కాగితానని ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వచ్చిన యువకుడ్ని అని తెలిపారు. నేను ముఖ్యమంత్రికి అత్యంత సన్నిహితుడుని అయితే భువనగిరి పార్లమెంట్ ప్రజలకు మంచిదే కదా అని తెలిపారు ఈ ప్రాంతం అభివృద్ధికి మరింత నిధులు తెచ్చే అవకాశం ఉందన్నారు. నా తల్లిదండ్రులు నా పార్టీ ప్రజలను మోసం చేసే విధంగా పెంచలేదన్నారు. కులమతాలకు అతీతంగా కోమటిరెడ్డి బ్రదర్స్ పనిచేస్తారన్నారు. గత కెసిఆర్ ప్రభుత్వం కేంద్ర నిధులు తీసుకోవడంలో విఫలమయ్యారన్నారు. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు రావాలంటే నన్ను ఎంపీ గా గెలిపించండి. మోడీ పదేళ్ల పాలనలో తెలంగాణకు గాడిద గుడ్డు ఇచ్చిందని ఎద్దేవా చేశారు. తెలంగాణలో కేసీఆర్ ప్రజల సొమ్మును దొచ్చుకుంటే మోడీ ప్రభుత్వం ఏమి చేసిందన్నారు. రాజ్యాంగంలో సెక్యులర్ అనే తొలగించడానికి రిజర్వేషన్లు తీయడానికి కుట్రలు పన్నుతున్నారని తెలిపారు. ఎస్సీ బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా అమేశాలు మోడీలు ఎవరిస్తున్నారని ఆరోపించారు. ఈ మీడియా సమావేశంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి పున్న కైలాస్ నేత భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతం శెట్టి వెంకటేశ్వర్లు, టిపిసిసి సభ్యులు రామ్, నియోజకవర్గ కోఆర్డినేటర్ లక్ష్మి, శ్రీకాంత్ యాదవ్ పాల్గొన్నారు.

కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేకపూజలు నిర్వహించిన తీన్మార్ మల్లన్న

నవతెలంగాణ-చిట్యాలటౌన్

ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం ,వరంగల్ జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ,నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం తో కలిసి శుక్రవారం పట్టణంలోని కనకదుర్గ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నల్లగొండలో నామినేషన్ వేయడానికి బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కాటం వెంకటేశం, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జడల చిన్నమల్లయ్య యాదవ్, కనకదుర్గ దేవస్థానం చైర్మన్ మారగొని ఆంజనేయులు ,పలువురు మండల కాంగ్రెస్ నాయకులు ,కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.



గీతకార్మికుడు శ్రీనును పరామర్శించిన అచ్చాలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని వనిపాకల గ్రామంలో ఇటీవల తాటి చెట్టు పై నుండి పడి గాయపడిన గీత కార్మికుడు కట్టంగూరి శ్రీను కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతుండగా శుక్రవారం ఆయనను గీత కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామన గుండ్ల అచ్చాలు పరామర్శించారు. ఆయన ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తాటి చెట్లకు ప్రత్యామ్నాయంగా ఖర్జూర వనాన్ని పెంచి గీత వృత్తిని కాపాడాలన్నారు .తాటి చెట్ల పైనుండి పడ్డ గీత కార్మికులకు ప్రభుత్వం పది లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు . పరామర్శించిన వారిలో స్థానిక గీత కార్మిక నాయకులు గునుగుంట్ల నాగయ్య, కట్టంగూరి శంకరయ్య, బొడిగ సతీష్ తదితరులు ఉన్నారు.



త్యాగాల చరిత్ర కలిగిన సీపీఐ(ఎం) అభ్యర్థికి ఓటేసి గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శివర్గ సభ్యులు పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-నాంపల్లి

పార్లమెంటు ఎన్నికలలో కులాల పేర, మతాలపేరా ఓట్లు అడుగుతూ ప్రజలను చీల్చే కుట్రలకు పాల్పడుతున్న పార్టీలను చిత్తుచిత్తుగా ఓడించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పాలడుగు నాగార్జున అన్నారు. మండలంలోని శుక్రవారం మహమదాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశానికి తలమానికంగా ఉన్న రాజ్యాంగాన్ని తొలగించాలని రిజర్వేషన్లు తీసివేయాలని మోడీ



ప్రభుత్వం చూస్తుందన్నారు. అనేక సందర్భాల్లో మంత్రులు బహిరంగంగా రాజ్యాంగాన్ని తొలగిస్తామన్నారు. అలాంటివారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. అలవి గాని హామీలు ఇచ్చి ఎన్నికల్లో లబ్ది పొంది అధికారంలోకి వచ్చిన పార్టీలు వాగ్దానాల అమలుకు చిత్తశుద్ధితో కృషి చేయాలని లేని పక్షంలో వారి నిజస్వరూపం బయటపడే రోజు వస్తుందన్నారు. ప్రచార కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నాంపల్లి మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకారపు నరేష్ , ఖమ్మంపాటి శంకర్, నాయకులు కర్నే వెంకన్న, కొమ్ము లక్ష్మయ్య, ముఖేష్, వెంకటయ్య, యాదగిరి, అండాలు, ఝాన్సీ తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరీ సంతకాలతో పొదుపు సంఘం డబ్బులు స్వాహా

- వీఓఏ చేతివాటం, సహకరించిన బ్యాంక్ సిబ్బంది?
- బ్యాంక్ ముందు ఆందోళన చేస్తున్న సభ్యులు

నవతెలంగాణ-గరిడేపల్లి

పొదుపు సంఘం సభ్యుల సంతకాలు ఫోర్జరీ చేసి రూ. 10 లక్షలు స్వాహా చేశారు. ఈ విషయమై బాధితులు గడ్డిపల్లి ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ఆందోళన నిర్వహించారు.నేరేడుచర్ల మండలం ఫత్తేపురం గ్రామానికి చెందిన సాయిసుధా సమభావన సంఘం సభ్యులు శుక్రవారం లోన్ కోసం గడ్డిపల్లి బ్యాంక్‌కు వచ్చారు.తమ సంఘానికి లోన్ కావాలని బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్‌ని అడిగారు. ఆల్రెడీ మీ సంఘం పేరు మీద రూ.10 లక్షలు లోన్ ఉందని ఫీల్డ్ ఆఫీసర్ చెప్పడంతో వాళ్ళంతా అవాక్కయ్యారు.అసలు మేమెప్పుడు లోన్ తీసుకున్నామని బ్యాంక్ సిబ్బందిని నిలదీయడంతో విషయం బయటికి వచ్చింది.2023 నవంబర్ 9 వ తారీఖున రూ.10 లక్షల సీసీఎల్ లోన్ కావాలంటూ ఫత్తేపురం గ్రామానికి చెందిన వీఓఏ సంఘం సభ్యుల ఫోర్జరీ సంతకాలు, స్టాంప్‌లతో పాటు కమ్యూనిటీ కో ఆర్డినేటర్ సంతకంతో బ్యాంక్‌లో తీర్మానం కాపీ ఇచ్చిందని, బ్యాంక్ సిబ్బంది కూడా కనీసం విచారించకుండా, 1వ, 2వ లీడర్‌లు లేకుండానే అమౌంట్ వేరే అకౌంట్‌లోకి ట్రాన్స్‌ఫర్ చేశారని బాధితులు ఆరోపించారు. అసలు సంఘం సభ్యులు, సంఘ లీడర్లు లేకుండా బ్యాంక్ సిబ్బంది ఎలా వేరే వ్యక్తుల అకౌంట్‌లోకి డబ్బులు ట్రాన్స్‌ఫర్ చేస్తారంటూ గడ్డిపల్లి ఎస్‌బీఐ బ్యాంక్ ముందు ఆందోళన నిర్వహించారు. తమ అకౌంట్ లో డబ్బులు తమకు ఇవ్వడానికి వంద రూల్స్ చెప్పే బ్యాంక్ అధికారులు ముడుపులు తీసుకోకుండా ఇంత పని చేశారా అనే అనుమానం వ్యక్తమవుతుందని, అధికారులు సంబంధిత వీఓఏ ఇద్దరు కలిసి డబ్బులు కాజేసి ఉంటారని, అధికారులు తమ డబ్బులు తమకు ఇప్పించాలని, నిర్లక్ష్యంగా వ్యవహరించిన బ్యాంక్ సిబ్బంది, సంతకాలు ఫోర్జరీ చేసిన వీఓఏ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

వీఓఏ పై, బాధ్యులపై చర్యలు తీసుకుంటాం
ఏపీఎం నాగేందర్, నేరేడుచర్ల

ఫోర్జరీ సంతకాలతో పొదుపు సంఘం డబ్బులు విత్‌డ్రా చేసిన వీఓఏ, ఇతర బాధ్యులపై చర్యలు తీసుకుంటాం.ఎలక్షన్ కోడ్ ఉన్నందువల్ల ఇప్పుడు సమావేశం ఏర్పాటు చేయాలకపోతున్నాం.ఎన్నికల కోడ్ అయిపోగానే గ్రామంలో సమావేశం నిర్వహించి చేసి చర్యలు తీసుకుంటాం.



వీఓఏ పై, బ్యాంక్ సిబ్బంది పై చర్యలు తీసుకోవాలి
పద్మ, సంఘం 1వ లీడర్

ఫోర్జరీ సంతకాలతో పొదుపు సంఘం డబ్బులు విత్‌డ్రా చేసిన వీఓఏ, 1,2 వ లీడర్ లేకుండానే ఫోర్జరీ సంతకాలు చూసుకోకుండా వేరే అకౌంట్‌లోకి అమౌంట్ ట్రాన్స్‌ఫర్ చేసిన బ్యాంక్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి.మా డబ్బులు మాకు ఇప్పించి న్యాయం చేయాలి.

ఎన్నికల నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలి

- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే జెండగే

నవతెలంగాణ-భువనగిరి



ఎన్నికల నిబంధనలను పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంత్ కే జెండగే నోడల్ అధికారులకు సూచించారు. శుక్రవారం కాన్ఫరెన్స్ హాలులో ఆయన నోడల్ అధికారులతో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షించారు. ఈ సందర్భంగా నోడల్ అధికారులతో మాట్లాడారు. ఎన్నికల నిబంధనలను ఖచ్చితంగా అమలు చేసేందుకు క్షేత్రస్థాయిలో అన్ని చర్యలను తీసుకోవాలని, నోడల్ అధికారుల విధి విధానాల మార్గదర్శకాల పట్ల క్షుణంగా అవగాహన కలిగి వుండాలని సూచించారు. ప్రతి ఒక్కరూ ఓటింగ్ లో పాల్గొనేలా, ఓటింగ్ శాతం పెరిగేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలన్నారు. పోలింగ్ సిబ్బందికి కావలసిన అన్ని రకాల మెటీరియల్ సిద్ధంగా ఉంచాలని, ఎన్నికల సిబ్బందిని తరలించే వాహనాల ఫిట్ నెస్ పరీక్షించి సిద్ధం చేయాలని, ఎన్నికల కోడ్ పర్యవేక్షించే టీములు ఎన్నికల ప్రవర్తనా నియమావళిని అతిక్రమించకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరు ఓటు వేసేలా స్వీప్ ప్రచార కార్యక్రమాలు ముమ్మరం చేయాలని, నోడల్ అధికారులు సమన్వయంతో ఎన్నికల ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని అన్నారు. హీట్ వే ఉంది కాబట్టి అగ్నిమాపక సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

బండమీది చందుపట్ల ఫీల్డ్ అసిస్టెంట్‌పై గ్రామస్తుల తిరుగుబాటు

నవతెలంగాణ-చివ్వెంల



చివ్వెంల మండల పరిధిలోని బండమీది చందుపట్ల గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ గుయ్యం రవిపై గ్రామస్తులు శుక్రవారం తిరుగుబాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 600 మందికి పైగా కూలీలు ఉన్న గ్రామంలో కావాలని తనకు అనుకూలంగా ఉన్న ముగ్గురు మేట్ల సహాయంతో నిత్యం పెట్టిన వారికి పని పెడుతూ మిగతా వారిని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఆరోపించారు. నేను చెప్పిన రోజే పనికిరావాలని హుకుం జారీ చేస్తున్నాడని, నచ్చినవారిని మేట్లుగా నియమించుకొని ఉపాధి హామీ పనికి రాకున్నా 50 మందికి పై కూలీలకు నిత్యం హాజర్లు వేస్తూ వారి వద్ద నుండి కొంత నగదు తీసుకొని అవినీతికి పాల్పడుతున్నాడని ఆరోపించారు.ఫీల్డ్ అసిస్టెంట్ అవినీతిపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న గ్రామ కార్యదర్శి చలమయ్య, ఏపీవో నాగయ్య ఫీల్డ్ అసిస్టెంట్ ఉపాధికూలీల వద్దకు వచ్చి వారికి నచ్చజెప్పి వారు ఉపాధిపనికి వెళ్లాలని ఆదేశించి పని చేసిన వారికి హాజరు నమోదు చేసి ఇబ్బందులు లేకుండా చూస్తామని హామీ ఇచ్చారు.

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే అభివృద్ధి

- భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నవతెలంగాణ-చింతలపాలెం

కాంగ్రెస్ ప్రభుత్వంతోనే మండలంలో అభివృద్ధి జరిగిందని నీటి పారుదల శాఖ మంత్రి ఎన్ ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని దొండపాడు గ్రామంలో ఎంపీ ఎన్నికల ప్రచారంలో భాగంగా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.కాంగ్రెస్ ప్రభుత్వంలోనే మండలపరిధిలోని గ్రామాలు అభివృద్ధి జరిగిందని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉన్నప్పుడే ఆనాటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి, రోశయ్యలతో చెప్పి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేశారన్నారు.అంతేకాకుండా ఆ ప్రాజెక్టు ద్వార నీరు నిలవ చేసి కృష్ణానది ఆయకట్టు ప్రాంతాల్లో ఎత్తిపోతల పథకాలు నిర్మించి గ్రామాల్లో సాగునీటి సమస్యలు లేకుండా చేశారన్నారు. మండలంలోని ఆయా గ్రామాల ఆర్ అండ్ ఆర్ సెంటర్లలో రోడ్లు, భవనాలు, తాగు నీటి సమస్య, విద్యుత్ సరఫరా, మౌలిక వసతులు కల్పించామనీ, ఏ సమస్యలు లేకుండా చేశామని తెలిపారు. అదేవిధంగా దొండపాడు గ్రామంలో ఇంకో ఎత్తిపోతల ప్రాజెక్టును నిర్మిస్తామని హామీ ఇచ్చారు.గత నెలలో నక్కగూడెం గ్రామంలో ఎత్తిపోతల ప్రాజెక్టుకి శంకుస్థాపన చేశామని, ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున పనులు ఆగిపోయాయని, పాత ఎత్తిపోతల ప్రాజెక్టు పునరుద్ధరణ చేస్తామని తెలిపారు.మాజీ మంత్రి కుందూరుజానారెడ్డి మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థిగా కుందూరు రఘువీర్‌రెడ్డిని ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.ఈ ఎన్నికల్లో బీజేపీకి,బీఆర్ఎస్‌కు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరురఘువీర్‌రెడ్డి మాట్లాడారు.నల్గొండ ఎంపీ అభ్యర్థిగా తాను పోటీ చేయడం జరిగిందన్నారు.ఒక్కసారి ఆదరించి మెజార్టీతో గెలిపించాలని రఘువీర్‌రెడ్డి కోరారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యవర్గ సభ్యులు పల్లె వెంకటొరెడ్డి మాట్లాడుతూ సీపీఐ(ఎం) మద్దతుతో రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర మహిళా సమాఖ్య అధ్యక్షురాలు సృజన, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వి.నారాయణరెడ్డి, కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎస్ ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నరాల కొండారెడ్డి,సీపీఐ(ఎం) మండల ప్రధానకార్యదర్శి కే.సుందరమల్లేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్, సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు పాల్గొన్నారు.



బీజేపీ పీడ వదిలించేందుకు సిద్ధం కావాలి

- మాజీ ఎమ్మెల్యే జూలకంటిరంగారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్‌టౌన్

దేశంలో బీజేపీ పీడ వదిలించేందుకు ప్రజలంతా సిద్ధం కావాలని సీపీఐఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రాత్రి హుజూర్‌నగర్‌లో జరిగిన ఇండియా కూటమి పార్లమెంట్ ఎన్నికల ప్రచార సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. దేశంలో ప్రధాని నరేంద్రమోడీ అనేక రకాల హామీలు ఇచ్చి అధికారం లోకొచ్చాక ఏ ఒక్క హామీని అమలు చేయలేదని విమర్శించారు. మతాల పేరుతో ప్రజలను విభజిస్తూ మతవిద్వేషాలు రెచ్చగొడుతూ ఓట్లు సీట్లు ప్రాతిపదికన ముందుకెళ్తున్నారన్నారు.ప్రభుత్వ విధానాలను ప్రశ్నించిన ప్రతిపక్షాలపై కేసులు పెడుతూ జైలుకు పంపుతున్నారన్నారు .ఇప్పటికే ఇద్దరు ముఖ్యమంత్రులు జైలు జీవితం గడపడం ఇందుకు నిదర్శనమన్నారు.త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బీజేపీకి వ్యతిరేకంగా ఓటేసి తరిమికొట్టాలన్నారు.రాష్ట్రంలో నయా నవాబులాగా పరిపాలన చేసిన బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కూడా ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.నల్గొండ పార్లమెంటు పరిధిలో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డికి అత్యధిక మెజారిటీ వచ్చేలా చేయాలని అన్నారు. రాష్ట్ర మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్ రెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో ఇండియా కూటమి అత్యధిక స్థానాల్లో గెలుపొంది రాహుల్‌గాంధీ ప్రధానమంత్రి కావడం ఖాయమని జోస్యం చెప్పారు.అనంతరం కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డితో పాటు పలువురు నాయకులు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్‌రెడ్డి, సీపీఐ జిల్లా రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎల్లావుల రాములు, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు తన్నీరు మల్లికార్జున్, సీపీఐఎం పట్టణ కార్యదర్శి నాగారపుపాండు, నాయకులు దొంగరి వెంకటేశ్వర్లు, దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, చావా కిరణ్మయి పాల్గొన్నారు.



‘బీజేపీవి ప్రమాదకరమైన విధానాలు’

నవతెలంగాణ-ఆలేరుటౌన్

బీజేపీ మోడీ ప్రభుత్వం ప్రమాదకరమైన విధానాలు అవలంబిస్తోందని, ఈ పార్లమెంట్ ఎన్నికలలో బీజేపీ, దాని భాగస్వామ్య పక్షాలను ఓడించాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర నాయకులు మందారి డేవిడ్ కుమార్, ఐఎఫ్‌టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్.జనార్ధన్ లు ప్రజలను కోరారు. ఆలేరు పట్టణంలో శుక్రవారం లో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ యాదాద్రి భువనగిరి జిల్లా జనరల్ బాడీ సమావేశం పార్టీ జిల్లా నాయకులు సాదుల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించారు. రెండు నిమిషాలు మౌనం పాటించి అమరులకు నివాళులర్పించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా సీనియర్ నాయకులు కర్రె పాండరి, వగ్గు మల్లయ్య, భువనగిరి డివిజన్ కార్యదర్శి బేజాడి కుమార్, జిల్లా నాయకులు ఆర్.సీత, చిర బోయిన రాజయ్య,పద్మ సుదర్శన్, బర్మ బాబు,ప్రజా సంఘాల నాయకులు పిన్నపురెడ్డి రాఘవ రెడ్డి, తమ్మడి అంజయ్య, చిర బోయిన కొమురయ్య, వంగాల నర్సింహారెడ్డి, ఏనుగుల ఎల్లయ్య, ఏనుగుల ఉదయ్, కొమ్మిడి గోపాల్ రెడ్డి, జి. పరమేష్, ఊరడి రామ చంద్రు, ఓరుగంటి మైసయ్య కొంగరి సాయిరాం, గడ్డం యాదగిరి, ఆర్.ఉదయ్, దార యాదగిరి, శికిలం వెంకటేష్, కడకంచి రమేష్, కొమ్మిడి శ్రీకాంత్ రెడ్డి, కడకంచి బీరయ్య, కోరుటూరి బాల్ నర్సయ్య, ఏనుగుల భాస్కర్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే కుంభం ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి సామల కిరణ్ కుమార్ అధిక మెజార్టీతో గెలిపించాలని భువనగిరి శాసనసభ్యులు కుమార్ అనిల్ కుమార్ రెడ్డి శుక్రవారం పోచంపల్లి మండల పరిధిలో దేశ్ముకు పిలాయిపల్లి జగతి పెల్లి పెద్దగూడెం, జూలూరు కపరాయిపల్లి పెద్ద రావులపల్లి ఆయా గ్రామాలలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మూసి పక్షాన చేసి ఈ ప్రాంత రైతంగానికి సాగునీరు అందిస్తామని అన్నారు గత ప్రభుత్వంలో మూసి పక్షాలను చేస్తా అని చెప్పి మాట తప్పిన కేసీఆర్ ధర్మారెడ్డి ఫిలాయిపల్లి బునాది కాలువ పనులకు బడ్జెట్ కేటాయించకపోవడం వల్ల పనులు నిలిచిపోయాయి అన్నారు భువనగిరి పార్లమెంటులో 7 నియోజకవర్గాల్లో అత్యధిక మెజార్టీ భువనగిరి నియోజకవర్గం ప్రజలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి శ్రీ చామల కిరణ్ కుమార్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని, కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలనను చూసి ప్రజలు మద్దతుగా నిలుస్తున్నారని అన్నారు. ఈ ప్రాంతంలో ప్రజల ఆదరణ, ప్రజలు మద్దతుగా కాంగ్రెస్ పార్టీకి అండగాలి లిఉంటున్నారని ప్రతిపక్ష పార్టీలు ఎవరు ఎన్ని ఏమి చేసినా ఎన్ని మాయ మాటలు చెప్పినా ప్రజలు నమ్మే స్థితిలో లేరని కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేశం డిసిసి జిల్లా ఉపాధ్యక్షులు సామ మధుసూదన్ రెడ్డి పిఎసిఎస్ వైస్ చైర్మన్ రెడ్డి మరి నర్సింహారెడ్డి పాల్గొన్నారు.



విద్యుద్ఘాతంతో గేదే మృతి

నవతెలంగాణ-భూదాన్ పోచంపల్లి

మండలంలోని కనుముక్కల గ్రామంలో శుక్రవారం సాయంత్రం మంటిపల్లి పెంటయ్యకు చెందిన పాడి గేదే కరెంటు షాక్‌తో మృతి చెందింది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారము గ్రామ శివారు లోని వ్యవసాయ బావి వద్ద సాయంత్రం పశువులను మేపుతుండగా సమీపంలో కరెంటు వైర్ తెగి కింద పడి ఉన్నది. గమనించక కరెంటు వైర్‌కు తాకడంతో గేదె అక్కడక్కడే మృతి చెందింది. దీని విలువ సుమారు లక్ష రూపాయల వరకు ఉంటుందని రైతు తెలిపాడు. ప్రభుత్వ పరిహారం చెల్లించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

మహిళలను వేధిస్తే కఠినచర్యలు తప్పవు

- ఎస్పీ చందనా దీప్తి

నవతెలంగాణ-నల్లగొండ టౌన్

నల్లగొండ జిల్లా షి టీమ్ బృందాలు మహిళా రక్షణలో ముందుంటూ ఎలాంటి ఆపద వచ్చిన వెంటనే స్పందిస్తూ రక్షణ కల్పిస్తుందని, మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా యస్పి చందన దీప్తి శుక్రవారం తెలిపారు. జిల్లా పరిధిలో ఏప్రిల్ నెలలో మొత్తం 13 ఫిర్యాదులకు రాగా వాటి విచారణ అనంతరం 1 కేసు నమోదు చేసినట్టు తెలిపారు. జిల్లాలో షి టీమ్ బృందాలు జిల్లా వ్యాప్తంగా జన సమూహాలు ఎక్కువగా ఉండే ప్రాంతాలతో పాటు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, కళాశాలలు, మార్కెట్లు, షాపింగ్ మాల్స్ ఇలా ప్రతి చోటా డేగ కళ్లతో పర్యవేక్షణ చేస్తూ లైంగిక వేధింపులు, ఈవ్ టీజింగ్ మొదలు ప్రతి అంశంలో మహిళలకు ధైర్యాన్ని కల్పిస్తూ నిరంతరం ముందుకు సాగుతూ మన్ననలు అందుకుంటున్నాయి నల్లగొండ షీ టీమ్స్ బృందాలు... రక్షణ కల్పించే విషయంలోనే కాదు మహిళలు నేరుగా పోలీస్ స్టేషన్లకు రావాల్సిన అవసరం లేకుండా సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకుంటూ డయల్ 100 ద్వారా, పోలీస్ శాఖ విడుదల చేసిన క్యూ.ఆర్ కోడ్ స్కానింగ్ పద్ధతిలో, వాట్స్ అప్ లాంటి సామాజిక మాధ్యమాల ద్వారా ఫిర్యాదు చేసే అవకాశాన్ని మహిళలకు కల్పించి నిరంతరం షీ టీమ్స్ వారి వెన్నంటి నిలిచేలా ముందుకు సాగుతున్నాయన్నారు.

సామాజిక మాధ్యమాల పట్ల జాగ్రత్తా..

సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, ఇన్ స్టా గ్రామ్ లలో ఫ్రెండ్ రిక్వెస్ట్ పెట్టి వాటి ద్వారా పరిచయం పెంచుకోవడం, ఫొటోలు తీసుకొని మోసం చేస్తున్న కేసులు, వాట్సప్ షొటోలను స్క్రీన్ షాట్ తీసుకొని వాటిని మార్ఫింగ్ చేసి వాటినే ఆ అమ్మాయికి పంపి బ్లాక్ మెయిల్ చేస్తున్నారని, అందువల్ల మహిళలు, యువతులు, అమ్మాయిలు చాలా జాగ్రత్తగా ఉండాలని, సామాజిక మాధ్యమాలలో ఫొటోలు షేర్ చేసేటప్పుడు ఆలోచించి పోస్టు చేయాలని సూచించారు. అదే విధంగా పోస్ట్ చేసే ఫోటోలు ప్రైవసీలో ఉండేలా చూసుకోవాలని, సామాజిక మాధ్యమాలలో తెలియని ఫోన్ కాల్స్ వస్తే వాటిని ఎత్తవద్దని సూచిస్తున్నారు.

కార్మికుల పక్షాన పోరాడే జహంగీర్‌ని గెలిపించండి

నవతెలంగాణ -కట్టంగూర్

కార్మికుల పక్షాన పోరాడి వారి సమస్యల పరిష్కారం కోసం అనేక ఉద్యమాలలో పాల్గొన్న భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థిని గెలిపించాలని చేనేత కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు గంజి మురళి కోరారు శుక్రవారం మండల కేంద్రంలోని పద్మశాలి కాలనీలోని చేనేత కార్మికులను కలిసి ఓటును అభ్యర్థించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ కేంద్రంలో అధికారంలో ఉన్న 10 ఏండ్ల కాలంలో ప్రజలపై భారలు మోపిందన్నారు. కార్మిక చట్టాలు మార్చిన బీజేపీ కి ప్రజలు ఎందుకు ఓట్లు వేయాలని ప్రశ్నించారు. కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై అవగాహన సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ను 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో సుత్తి కొడవలి నక్షత్రం గుర్తు పై ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు చిన్నపాక లక్ష్మీనారాయణ, దండెంపల్లి సత్తయ్య, మల్లం మహేష్, మండల కార్యదర్శి పెంజెర్ల సైదులు ఉన్నారు.



కట్టంగూర్‌లో..

నార్కట్‌పల్లి : భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ గెలుపుతో బోనగిరి అభివృద్ధికి మలుపు అని ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శ్రీ రామోజీ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో గురువారం రాత్రి జహంగీర్ గెలుపు కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత పార్లమెంట్ అభ్యర్థిగా బూర నర్సయ్య గౌడ్ ఈ ప్రాంతానికి చేసింది ఏమీ లేదని, సీపీఐ(ఎం) అభ్యర్థి జహంగీర్ ప్రజల కోసం పోరాటం చేసి జైలుకు సైతం వెళ్లారని పేర్కొన్నారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ప్రతి ఒక్కరు ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి చెరుకు పెద్దులు , కృష్ణారెడ్డి, భగవంత రెడ్డి, గోపాలు నరసింహ చారి, తదితరులు పాల్గొన్నారు.



నార్కట్‌పల్లిలో..

ఘనంగా ఐఎన్‌టీయూసీ ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

ఐఎన్‌టీయూసీ 103వ ఆవిర్భావదినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలో శుక్రవారం అధ్యక్షులు రుద్రోజు శేఖర్ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు బత్తుల ఉషయ్య ,దూదిమెట్ల సత్తయ్య సట్టు సత్తయ్య, ఐతరాజు యాదయ్య , దుదిమెట్ల స్రవంతి, పట్టణ అధ్యక్షులు జెరిపోతుల భరత్ ఎండి సర్వర్ అలి ,సమద్ సత్యనారాయణ కనకయ్య సైదులు శంకర్ గణేష్ సంపత్ షరీఫ్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అభ్యర్థికి మద్దతివ్వాలనే అభిప్రాయం టీడీపీశ్రేణుల్లో ఉంది

నవతెలంగాణ-చండూరు

పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మద్దతు పలికాలనే అభిప్రాయం టీడీపీ క్యాడర్ లో ఉందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జక్కలి ఐలయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ పదేండ్ల బీఆర్ఎస్ పాలనపై అనేక పోరాటాలు ఉద్యమాలు చేశామని, బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దే దించడంలో కార్యకర్తలు క్రియాశీలక పాత్ర పోషించారని తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపునకు తమ వంతు పాత్ర పోషించామన్నారు. అసెంబ్లీ ఎన్నికల మాదిరిగానే పార్లమెంట్ ఎన్నికలలో కూడా కాంగ్రెస్ అభ్యర్థికి ఓట్లు వేయాలనే అభిప్రాయానికి స్థానిక టిడిపి శ్రేణులు వచ్చినట్లు తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి మద్దతుగా ఉంటూ ఈ ప్రాంత అభివృద్ధిలో భాగస్వామ్యం అవుతామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి మక్కెన అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు ఎర్రజల్ల లింగయ్య, దోమల వెంకన్న, మొగుదాల పార్వతమ్మ, నాయకులు పుప్పాల యాదయ్య, మారగోని పాపయ్య,గుడే మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాపాలన పేరుతో ప్రతీకారపాలన

నవతెలంగాణ-పెన్‌పహాడ్

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాష్ట్రంలో ప్రజాపాలన పేరుతో ప్రతీకార పాలన సాగిస్తున్నారని మాజీమంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు.బీఆర్ఎస్ నల్లగొండ లోక్‌సభ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపుకై మండలపరిధిలోని దూపహాడ్ గ్రామంలో ఇంటింటి ప్రచారంలో శుక్రవారం ఆయన మాట్లాడారు.వంద రోజుల అబద్ధాల కాంగ్రెస్ ప్రభుత్వానికి 10 ఏండ్ల నిజాయితీ పాలన అందించిన బీఆర్ఎస్‌ల మధ్య పోటీ జరుగుతుందన్నారు.రాష్ట్రంలో కరువుతో పంటలు ఎండిపోయి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ గ్యారంటీల ప్రభుత్వం కాదని, గారడీల ప్రభుత్వమన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం శ్వేత పత్రాల పేరుతో గత ప్రభుత్వాన్ని బదనాం చేసే కుట్రలు చేస్తుంది తప్ప ప్రజల సమస్యలు పరిష్కరించడం లేదన్నారుఈ కార్యక్రమంలో పార్లమెంట్‌ఎన్నికల సమన్వయకర్త ఇస్లావత్ రామచంద్రనాయక్, ఎంపీపీ నెమ్మాది భిక్షం, తెలంగాణ వికాస సమితి జిల్లా అధ్యక్షులు బిట్టు నాగేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు దొంగరి యుగంధర్, పీఏసీఎస్ చైర్మెన్ వెన్న సీతారాంరెడ్డి, తూముల ఇంద్రసేనారావు, పొదిల నాగార్జున, మాజీ సర్పంచులు గుగ్గిళ్ళ సోమయ్య, తురక భద్రయ్య, నాయకులు యగ్గడి మురళి, మనోహర్, దాసరి శ్రీనివాస్, ఒగ్గు గోపి, దాచేపల్లి సుధాకర్, నల్లపు శ్రీను, గ్రామ శాఖ అధ్యక్షుడు జడ వీరయ్య, కత్తి ఉపేందర్, మాతంగి అరవింద్, గుగ్గిళ్ళ ప్రేమ్‌కుమార్, హుస్సేన్, వీరభద్రం, గోవిందరావు, సోషల్ మీడియా రవియాదవ్ పాల్గొన్నారు.

నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకల్లో విద్యాసాగర్‌రావు

చింతపల్లి:మండలంలోని గడియ గౌరారం గ్రామానికి చెందిన గండికోట అలివేలు వెంకటయ్య ల కూతురు భువనేశ్వరి, కుమారులు పవన్ వరుణ్‌ల నూతన పట్టు వస్త్రాలంకరణ వేడుకలను మండల కేంద్రంలోని జీపి రెడ్డి ఫంక్షన్ లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు ఉజ్జిని విద్యాసాగర్ రావు, ప్రముఖ వ్యాపార వేత్త వరికుప్పల వెంకట్రాములు (వి.వి ఆర్), సీపీఐ గ్రామ శాఖ కార్యదర్శి ఉజ్జిని అంజలి రావు లు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వరికుప్పల రాజశేఖర్, వి. పాపయ్య,వి. ఆంజనేయులు, రామకృష్ణ, రమేష్, వి.శివ, వి. శేఖర్, పల్లపు నరసింహ గుర్రం రామస్వామి, జక్కులమల్లేష్, మారపాకుల వెంకటయ్య, గండికోట రవి, ఇడగోటి శివ, జక్కుల యాదయ్య, జక్కుల జంగయ్య, సతీష్, జక్కుల రమేష్, నారామోని శంకర్, లింగం ,తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

5

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | మే 04. 2024 | www.navatelangana.com

బీఆర్‌ఎస్‌ అభ్యర్థి గెలుపు కోసం ఇంటింటి ప్రచారం



నవ తెలంగాణ-నకిరేకల్

పార్లమెంట్ ఎలక్షన్ లో భాగంగా భువనగిరి అభ్యర్థి క్యామ మల్లేష్ యాదవ్ ను కారు గుర్తుకే ఓటు వేసి గెలిపించాలని కోరుతూ శుక్రవారం నకిరేకల్ మున్సిపల్ పరిధిలోని 12,13వ వార్డుల లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు ఎల్లపు రెడ్డి సైదా రెడ్డి, నాయకులు నడికుడి వెంకటేశ్వర్లు, రాచకొండ వెంకన్న, యానాల లింగారెడ్డి, దైద పరమేశం, చెవుగొని శంకర్ తదితరులు పాల్గొన్నారు.

త్వరిత గతంగా ఆధారాలతో సమాధానాలు సమర్పించాలి



నవతెలంగాణ-మిర్యాలగూడ

ఆడిట్ అభ్యంతరాలపై త్వరిత గతంగా ఆధారాలతో సమాధానాలు సమర్పించాలని జిల్లా విజిలెన్స్ అధికారి వేణుగోపాలరావు ఆదేశించారు. శుక్రవారం ఎంపిడీవో కార్యాలయంలో మిర్యాలగూడ మండలంలో 2018-19 నుండి 2023-24 వరకు నిర్వహించిన సోషల్ ఆడిట్లో తెలిపిన ఆడిట్ అభ్యంతరంలపై సమాధానములు తీసుకొనుటకు పంచాయతీ కార్యదర్శులతో, ఎపిఓ, టెక్నికల్ అసిస్టెంట్లతో సమావేశం నిర్వహించినారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆడిట్ అభ్యంతరంలపై సమాధానములు మూడు లేదా నాలుగు రోజులలో తగిన ఆధారాలతో సమాధానములు సమర్పించాలన్నారు. లేని యెడల ఫైనాన్షియల్ ఇన్వాల్వ్ మెంట్ ఉన్న చోట రికవరీ చేపట్టి తగిన చర్యలు చేపట్టబడునని తెలిపారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ గౌతమి, టెక్నికల్ అసిస్టెంట్ వింధ్యారాణి ఎంపిడిఓ శేషగిరి శర్మ, ఎంపిఓ పద్మ పాల్గొన్నారు.

ప్రజా గొంతుక ఎండి జాహంగీర్ ను గెలిపించండి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపు

నవతెలంగాణ - చండూరు

నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం అలుపెరుగని పోరాటాలు నిర్వహిస్తున్న ప్రజల మధ్య ఉంటూ ప్రశ్నించే ప్రజాగొంతుక భువనగిరి పార్లమెంటు సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి.జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లాకార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం పిలుపునిచ్చారు. శుక్రవారం మండల పరిధిలోని కొండాపురం, బోడంగి పర్తి, నేర్మాట గ్రామంలో భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్ గెలిపించాలని కోరుతూఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జహంగీర్ గత 35 సంవత్సరాలుగా కమ్యూనిస్టు పార్టీలో పని చేస్తూ ప్రజాక్షేత్రంలో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం



నిరంతరం పోరాడుతూ తాగునీరు సాగునీరు మూసి నదిని ప్రక్షాళన చేయాలని అనేక ఉద్యమాలు పాదయాత్రలు నిర్వహించిన ప్రజానాయకుడు జహంగీర్ అన్నారు. మోడీ ప్రభుత్వం దేశంలో దేశ సంపదని ఉన్నతవరకాలకు దోశ పెడుతూ అంబానీ ఆదానిలకు ప్రభుత్వ రంగ సంస్థల్ని అమ్ముతున్నారన్నారు. మతం పేరా దేవుళ్ళ పేరా విభజిస్తూ పరిపాలన కొనసాగిస్తున్నాడని దుర్మార్గమైన పాలనకు గోరి కట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని ప్రజలు మేల్కొలుపు మేలుకోకపోతే భారత రాజ్యాంగాన్ని మార్చి ఆ ప్లేస్లో మనువాదాన్ని తీసుకొచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు .ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం అహర్నిశలు పనిచేస్తున్న జహంగీర్ సుత్తి కోడల నక్షత్రం గుర్తుపైన రాజకీయాలకతీతంగా ఓట్లు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వారు ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఆ సానికట మండల సహాయ కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ గౌడ్, పడసబోయిన యాదగిరి, నారా పాక శంకర్ , మారెమ్మ తదితరులు పాల్గొన్నారు.

జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ కరపత్రాలు పంపిణీ



నవతెలంగాణ-చౌటుప్పల్

భువనగిరి పార్లమెంట్ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎమ్.డి.జహంగీర్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 9వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ దండ హిమబిందుఅరుణ్‌కుమార్ ఆధ్వర్యంలో ముమ్మరంగా ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ కరపత్రాలు పంపిణీచేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళల నుండి జహంగీర్‌కు మంచి ఆదరణ లభిస్తుందన్నారు. పేదల సమస్యలు పరిష్కారం కావాలంటే జహంగీర్‌ను గెలిపించుకోవాలన్నారు. పదేళ్ల బీజేపీ పాలనలో పెద్ద ఎత్తున ధరలు పెరిగి పేద ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పేదలకు అండ ఎర్రజెండా అన్నారు. 35 ఏళ్లుగా ప్రజా సమస్యల పరిష్కారం కోసం జహంగీర్ సమరశీల పోరాటాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు ఓట్లు వేసి జహంగీర్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు దండ అరుణ్‌కుమార్, నాయకులు చింతకింది పాండు, నెల్లికంటి నర్సింహా, రమ్య, అమరావతి, ఎమ్.డి.రేష్మ యాదమ్మ కలమ్మ పాల్గొన్నారు.

ప్రజాఉద్యమాల ముద్దుబిడ్డను గెలిపించండి



నవతెలంగాణ-ఆలేరు టౌన్

ప్రజా ఉద్యమాల ముద్దుబిడ్డ, సీపీఐ(ఎం) భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్‌ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దుపటి వెంకటేష్ అన్నారు. జహంగీర్‌ని గెలిపించాలని కోరుతూ మండలంలోని శర్బానాపురం గ్రామంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం కార్మికులు, కర్షకులు పేదల శ్రేయస్సు కోసం పాటుపడే ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కార్మికులు, కర్షకులు పేదలను కోరారు. దశాబ్దాలుగా మారిన రాజకీయ విధానంలో పెట్టుబడిదారులు, కార్పొరేట్ శక్తులు రాజకీయాల్లోకి చొరబడి ఎన్నికలను డబ్బు మయం చేశారని, ఈ ఎన్నికలలో మతోన్మాదంతో జత కూడిన కార్పొరేట్ శక్తులను, పార్టీలు మారే అవకాశవాద శక్తులను ఓడించి బుద్ధి చెప్పవలసిన బాధ్యత ఇక్కడి ఓటరు మహాశయులకి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యులు సుధా గాని సత్య రాజయ్య బుగ్గ నవీన్ ,కారే రాజు, రామాచారి నాయకులు మల్లేష్, ప్రవీణ్, నరేష్, స్వామి, యాదగిరి, సిద్ధులు, ప్రశాంత్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీని చిత్తుగా ఓడించాలి

- మంత్రి ఉత్తంకుమార్‌రెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని చిత్తుగా ఓడించి ఆ పార్టీకితగిన గుణపాఠం చెప్పాలని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు.శుక్రవారం స్థానిక కౌండిన్య ఫంక్షన్‌హాల్ నందు సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన ఎమాట్లాడారు రాష్ట్రంలో బీఆర్ఎస్ పని అయిపోయిందన్నారు.కేంద్రంలో బీజేపీ మళ్లీ అధికారంలోకి వస్తే దేశంలో ప్రజాస్వామ్యం ఉండదన్నారు.కాంగ్రెస్, సీపీఐ భావజాలం ఒక్కటేనన్నారు. కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రఘువీరారెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు. తెలంగాణ రాష్ట్రానికి ప్రధానమంత్రి మోడీ చేసింది ఏమీ లేదన్నారు.రాష్ట్రంలో పదేండ్ల బీఆర్ఎస్ రాచరిక పాలన సాగించిందన్నారు.బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కాంగ్రెస్‌తోనే సాధ్యమన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు ప్రభాకర్, రాష్ట్ర నాయకులు గన్నా చంద్రశేఖర్,మేకల శ్రీనివాసరావు, కంబాల శ్రీనివాస్,గుండు వెంకటేశ్వర్లు, ధనుంజయ నాయుడు, దేవర మల్లేశ్వరి, ఎల్లావులరాములు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు స్వామా శివారెడ్డి, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ, బీఆర్‌ఎస్‌లను ఓడించండి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రవినాయిక్

నవతెలంగాణ-మిర్యాలగూడ

బీజేపీ, బీఆర్ఎస్ లను ఓడించి ఇండియా కూటమి అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ కోరారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్యులపై పన్నులు వేసి కార్పోరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నదని కులాల మధ్య మతాల మధ్య చిచ్చు పెడుతూ లౌకిక తత్వానికి తూట్లు పొడుస్తున్నదని మతం పేర కులం పేర ఓట్లు పొందాలని చూస్తున్నదన్నారు.ప్రజల మధ్య చిచ్చు పెడుతూ రాముని పేరు జపం చేస్తూ హిందువుల ఓట్లు కొల్లగొట్టాలని బిజెపి ప్రయత్నిస్తున్నదని వారి ప్రయత్నం ,ఆటలు సాగవన్నారు.బీఆర్ఎస్ గత పది సంవత్సరాల కాలంలో తెలంగాణ రాష్ట్రాన్ని ఆర్థికంగా దివాలా తీయించిందని కానీ వారి కెసిఆర్ కుటుంబం ఆస్తులు పెంచుకున్నారని ఆరోపించారు.జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ,బీఆర్ఎస్ లను ఓడించి సీపీఐ(ఎం), సీపీఐ బలపరిచిన ఇండియా కూటమి కాంగ్రెస్ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉక్కుర్తి స్వామిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెలువర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కుర్తి స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వెలువర్తి ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మండల నాయకులు గరిసె రవి, బత్తిని లింగయ్య, బోళ్ల శ్రీనివాస్, చిలుకూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న గౌడ్, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, కల్యాణి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్, బూడిది ఈదయ్య, పరకాల ముత్యాలు, దుడ్డు రమేష్, ఉక్కుర్తి చంద్రయ్య, బూడిద బిక్షమయ్య, పిట్టల గణేష్, కాసుల నవీన్, చెవ్వ మధు, ఎడవెల్లి నరసింహ, కల్యాణి హరికృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

రక్త మోడుతున్న రహదారులు

- నిద్రమత్తు, సామర్థ్యాన్ని మించి ప్రయాణం
- అనుభవంలేని డ్రైవర్లు



నవతెలంగాణ-మఠంపల్లి

ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి వచ్చేదాకా ప్రాణాలకు గ్యారెంటీ లేని ప్రయాణాలు అవుతున్నాయి. ఇటీవల జిల్లాలో రోజురోజుకు రోడ్డు ప్రమాదాలు పెరిగిపోతున్నాయి. తెల్లవారుజామున నిద్రమత్తులో డ్రైవర్లు ఆగిఉన్న వాహనాలను ఢీకొట్టుతున్నారు. దీంతో అనేకమంది మృత్యువాత పడుతున్నారు. ఆటోలలో సామర్థ్యానికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవడం ప్రమాదానికి దారితీస్తుంది. సూర్యాపేట జిల్లాలో ఈ నాలుగు నెలల కాలంలో 200కు పైగా రోడ్డు ప్రమాదాలు జరిగాయి. వందమందికి పైగా మృతి చెందారు అనేకమంది క్షతగాత్రులయ్యారు. సూర్యాపేట సమీపంలో ఆటోలో మోతాదుకు మించి 18 మంది పైగా ప్రయాణికులు ఎక్కించుకొని వస్తుండగా ఆటో ప్రమాదం జరిగి ఉపాధ్యాయురాలు మరో ఇరువురు మృతి చెందారు.

సూర్యాపేట పట్టణ కేంద్రంలో ఫ్లైఓవర్ పై అధివేగంగా కారు నడుపుతూ డివైడెడ్ ఢీకొని ముగ్గురు యువకులు మృతి చెందారు.అదే రోజు సూర్యాపేట సమీపంలోని రాజుగారితోట హోటల్ వద్ద కారు అదుపుతప్పి చెట్టు గుద్దుకొని ఇరువురు అక్కడికక్కడే మృతి సంఘటన జరిగింది.మునగాల మండలంలోని ముకుందాపురం హెచ్‌పీ బంకు వద్ద ఆగి ఉన్న లారీని వెనుక నుండి ఢీకొనడంతో భార్యాభర్తలు మృతి చెందారు. 48గంటల్లోనే కోదాడ సమీపంలో శ్రీరంగపురం వద్ద ఆగి ఉన్న లారీని కారు ఢీకొనడంతో ఆరుగురు మృతి చెందారు.ద్విచక్ర వాహనాల ప్రమాదంలో ఇటీవల కాలంలో ప్రతి రోడ్డు ప్రమాదంలో మరణించిన వ్యక్తి నుజ్జునుజ్జై భయాందోళనకు గురి చేసేలా ప్రమాదాలు ఉంటున్నాయి. రెండు రోజుల కింద గరిడేపల్లి నుండి సూర్యాపేట వెళ్తున్న కారు బంకు వద్ద ఒకేసారి మూడు వాహనాలను ఢీకొనడంతో ఒకరు అక్కడికక్కడే మరణించారు. పలువురు గాయాలపాలైన సంఘటన జరిగింది. జాతీయ రహదారి,పట్టణ ప్రాంతాల్లోనే ప్రధాన మండల రహదారులపైన ఇటీవల ప్రమాదాలు ఎక్కువయ్యాయి. భారీ ప్రమాదాలకు రోడ్ల వెంట ఎక్కడపడితే అక్కడ భారీవాహనాలు నిలుపుదల చేయడమే కారణమంటున్నారు.తెల్లవారుజామున నిద్రమత్తులో నిలిపిన వాహనాలను గుర్తించకపోవడంతో భారీ ప్రమాదాల సంభవిస్తున్నాయి.దీనికి తోడు అనుభవం లేని డ్రైవర్ల మూలాన ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ముఖ్యంగా గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో 15 ఏండ్లలోపు పిల్లలకు ద్విచక్ర వాహనాలు ఇవ్వడంతో వారు తెలిసి తెలియక అజాగ్రత్తగా ఓవర్ స్పీడ్ తో వెళ్తూ ప్రమాదాలకు గురవ్వటమే కాక ఇతరుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. జాతీయ రహదారిపై పోలీసులు బ్లాక్ స్పాట్లు గుర్తించిన, వాహనదారులు సైతం వాటిని సరిగా గుర్తించకపోవడం, అతివేగంతో వాహనాలునడపటం ప్రమాదాలకు కారణమవుతున్నాయి. వాహనదారులు వేగనియంత్రణ, అనుభవంకలిగి, లైసెన్స్‌లు విషయంలో పోలీసులు, రోడ్డు రవాణా అధికారులు కఠినంగా వ్యవహరించి ప్రమాదాలు అరికట్టాలని కోరుతున్నారు.

ఎన్నికలు పారదర్శకంగా జరగాలి

నవతెలంగాణ-సూర్యాపేటకలెక్టరేట్

లోక్ సభ ఎన్నికలు సమన్వయం, సమిష్టి కృషితో పారదర్శకంగా నిర్వహించాలని 13-నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల సాధారణ పరిశీలకులు మనోజ్‌కుమార్ మానిక్ రావ్ సూర్యవంశీ సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులు, మైక్రో అబ్జర్వర్లతో నిర్వహించిన సమావేశంలో జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఎస్.వెంకట్రావ్‌తో కలిసి మాట్లాడారు. జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు సంతృప్తిగా ఉన్నాయని, ఎన్నికల ప్రవర్తనా నియమావళి లోబడి నిర్వహణ ఉండాలని సూచించారు. ఎన్నికల విధుల్లో మైక్రోఅబ్జర్వర్లు , సెక్టార్ అధికారుల పాత్ర కీలకమన్నారు. ఏ పోలింగ్ కేంద్రంలో సమస్యలు ఉత్పన్నమైతే నా సెల్ నెం. 7337046757 నెంబర్ కి ఫోన్ చేయాలని సూచించారు. 229 క్రిటికల్ కేంద్రాల్లో బయట వెబ్ క్యాస్టింగ్ పర్యవేక్షణ జరగాలన్నారు.అన్ని చెక్ పోస్టుల్లో గట్టి నిఘా ఉంచాలని మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 10,00012 మంది ఓటర్లు ఉండగా, 728 ప్రాంతాలలో 1201 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని అన్నారు. ఇందులో భాగంగా నల్గొండ పరిధిలోకి 875 పోలింగ్ కేంద్రాలు అలాగే భువనగిరి పరిధిలోకి 326 పోలింగ్ కేంద్రాల ఉన్నాయని తెలిపారు. 85 ఏండ్ల పైబడిన సీనియర్ సిటిజన్ ఓటర్లు 6428 మంది, దివ్యాంగ



ఓటర్లు 17230 మంది ఉండగా, ముందస్తుగానే వారికి 12-డీ ఫారాలు అందించడం జరిగిందన్నారు. వీరిలో 699 మంది దరఖాస్తులు చేసుకోగా వాటిలో 692 మంది దరఖాస్తులను అర్హులుగా గుర్తించామని తెలిపారు. ఈ.సీ మార్గదర్శకాలకు అనుగుణంగా వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ ఓటింగ్ నిర్వహించడం తేదీ.3.5.2024, 4.5.2024 8.5.2024 మూడు రోజుల్లో హోమ్ ఓటింగ్ నిర్వహిస్తున్నమని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరేట్లో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ సెంటర్, ఎన్నికల కంట్రోల్ రూం, సోషల్ మీడియా ట్రాకింగ్ సెంటర్, అలాగే డిజిటల్ బ్యాంకింగ్ ట్రాన్సక్షన్ కేంద్రాలను సందర్శించి పనితీరును పరిశీలించారు.ఈ సమావేశంలో ఆదనపు కలెక్టర్లు సీహెచ్.ప్రియాంక, బీఎస్. లత, ఏఎస్పీ నాగేశ్వరరావు, నోడల్ అధికారులు సతీష్‌కుమార్, డీఏఓ శ్రీధర్‌రెడ్డి, అప్పారావు, మధుసూదన్, రాజు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను చూసి కాంగ్రెస్‌లో చేరుతున్నారు

- ఎమ్మెల్యే మందులసామేలు



నవతెలంగాణ-తుంగతుర్తి

కాంగ్రెస్ చేస్తున్న అభివృద్ధిపనులను చూసి విపక్షాలు ఖాళీ అవుతున్నాయని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు.శుక్రవారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ,డీసీఎంఎస్ డైరెక్టర్,తుంగతుర్తి సింగిల్ విండో చైర్మెన్ గుడిపాటి సైదులు,బీజేపీ రాష్ట్ర కిసాన్ సెల్ సభ్యురాలు దాయం ఝాన్సీరెడ్డి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్‌కు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరిన సైదులుకు,బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్న ఝాన్సీరెడ్డిలకు కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం హయాంలో అభివృద్ధి కుంటుపడిందని, తాను ఎమ్మెల్యేగా గెలిచిన అనంతరం రూ.కోట్ల నిధులతో అభివృద్ధి పనులు చేస్తున్నట్టు తెలిపారు.ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ఇచ్చిన హామీలన్నీ విడతల వారీగా అమలు చేస్తున్నామన్నారు.ఆగస్టు 15 లోపు రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు.వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌దే విజయమన్నారు.ఈకార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,టీపీసీసీ సభ్యులు గుడిపాటి నర్సయ్య, తుంగతుర్తి మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్, కిషన్‌రావు, కృష్ణమూర్తి, అజయ్ పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జహంగీర్‌ను గెలిపించండి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

నిరంతరం ప్రజల మధ్య ఉంటూ, ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడుతున్న భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండి. జహంగీర్ ను గెలిపించాలని ఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అరుణ జ్యోతి విజ్ఞప్తి చేశారు.చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామంలో శుక్రవారం ఉపాధి హామీ కూలీలతో వద్ద ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం గవర్నర్ లను అడ్డు పెట్టుకొని ప్రతిపక్ష రాష్ట్ర ప్రభుత్వాలను ఈడీ, సీబీఐ, ఐటీ వంటి సంస్థలను ఉసిగొల్పి ప్రతిపక్ష పార్టీల నాయకుల పై అక్రమ కేసుల్లో ఇరికించి ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు జిట్ట నగేష్ మాట్లాడుతూ ప్రజా సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన బీజేపీ ప్రభుత్వానికి ఇక చరమగీతం పాడి, వామపక్ష, లౌకిక ప్రజాస్వామ్య శక్తులు బలపరిచే జహంగీర్ ను ఓట్లు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యురాలు జిట్ట సరోజ, మండల నాయకులు ఐతరాజు నర్సింహా, గ్రామ శాఖ కార్యదర్శి బెలిజ మల్లయ్య, వివిధ ప్రజా సంఘాల నాయకులు కురుపటి లింగయ్య, సుగుణమ్మ, లక్ష్మమ్మ, సత్తయ్య, యాదయ్య, కమలమ్మ,



రామస్వామి, నర్సమ్మ పాల్గొన్నారు.

నకిరేకల్: పేదల సమస్యలు తీరాలంటే పేదల కష్టాలు తెలిసిన నాయకుడు ఎండి.జహంగీర్ ను గెలిపించాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్, పట్టణ కార్యదర్శి వంటేపాక వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. నకిరేకల్ మండలంలోని తాటికల్, బైరెడ్డిగూడెం గ్రామాలలో, మున్సిపాలిటీ పరిధిలోని 5, 6వార్డులలో భువనగిరి సీపీఐ(ఎం) ఎంపీ అభ్యర్థి ఎండి జహంగీర్ ను గెలిపెంచాలని కోరుతూ ఆ పార్టీ నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించి ఓట్లు అభ్యర్థించారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీని ఓడించి గుణపాఠం చెప్పాలన్నారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మర్రి వెంకటయ్య నాయకులు బండమీది ఎల్లయ్య, వంటేపాక కృష్ణ, నాగార్జున, జమదగ్ని పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మూసీలో వేసినట్టే

- బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్

నవతెలంగాణ-రాజపేట

రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్, బీజేపీలకు ఓటేస్తే మూసీ నదిలో వేసినట్టేనని భువనగిరి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాజపేట, పాముకుంట, బొందు గుల, చల్లూరులలో జరిగిన కార్నర్ మీటింగ్లో పాల్గొని ప్రసంగించారు. అమలు గాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలను నట్టేట ముంచిందని తెలిపారు. అంగట్లో సరుకులు కొన్నట్టు బీఆర్ఎస్ నాయకులను కొంటున్నారని ఎద్దేవ చేశారు. ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన రజాకారుల పాలన మించిపోయిందని పేర్కొన్నారు. మే 13న జరిగే ఎన్నికలలో పార్టీ అభ్యర్థి నా ఫ్యామిలీ వేషను రెండో నెంబరు కారు గుర్తుపైన ఓటు వేసి లక్ష మెజార్టీతో గెలిపించాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్ రెడ్డి, ఆలేరు మాజీ ఎమ్మెల్యే బూడిద బిక్షమయ్యగౌడ్, సుధా గాని హరి శంకర్ గౌడ్, తోట్ల స్వామి యాదవ్, కల్లూరి రామచంద్రారెడ్డి, ఎంపీపీ కోపగాని బాలమణి యాదగిరి గౌడ్,మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి రాంరెడ్డి, కాకర్ల ఉపేందర్, చింతలపూరి వెంకట్రాంరెడ్డి,ఎడ్ల బాలలక్ష్మి సంధిలా భాస్కర్ గౌడ్, గుంటి మధుసూదన్ రెడ్డి, మరల నాగరాజు,రేగు సిద్ధులు ,వీరేశం ,సత్యనారాయణ, జస్వంత్, భగత్ సింగ్ పాల్గొన్నారు.

జాతీయ కార్యవర్గ సభ్యులు అంజన్ మృతి పట్ల సంతాపం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంజన్ అకాల మృతి పట్ల శుక్రవారం ఆలేరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆలేరు మండల కమిటీ సభ్యులు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పట్టణ నాయకులు ఆంజనేయులు, జాంగిర్ పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికే స్థానిక సంస్థల్లో అవకాశం



నవతెలంగాణ- దేవరకొండ

పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం నేరేడు గుమ్ము మండలంలోని గుర్రపు తండా లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నల్గొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని దేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపిపి పాలెంక నాయక్,రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ సుభాష్ లాల్, జైపాల్ నాయక్,శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.

భువనగిరిలో కాంగ్రెస్‌దే గెలుపు : వీరేశం

నవతెలంగాణ-నకిరేకల్



పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరిలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డిని గెలిపించాలని కోరుతూ ఎమ్మెల్యే వీరేశం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ నాగలంచ వెంకటేశ్వరరావు, కౌన్సిలర్లు కందాల బిక్షం రెడ్డి, యానాల సుకన్య, నాయకులు యానాల లింగారెడ్డి, చెవుగోని శ్రీను, శానాల యుగంధర్ రెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో చేరికలు

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బచ్చుపల్లి గంగాధర్ రావు ఆధ్వర్యంలో శుక్రవారం నకిరేకల్ మండలంలోని మంగళపల్లి గ్రామానికి చెందిన బీ ఆర్ ఎస్ పార్టీ గామశాఖ అధ్యక్షుడు కొప్పుల వెంకన్న గౌడ్, సీనియర్ నాయకులు సందినేని కిషన్ రావు ,రాచమళ్ళ సోమయ్య ,పైళ్ళ జానయ్య ,పూల సతీష్ కాంగ్రెస్ పార్టీలో చేరగా ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నకిరేకంటి ఏసుపాదం, నాయకులు బచ్చుపల్లి భుజంగరావు, బచ్చుపల్లి మునేందర్ రావు, బొల్లేద్దు లక్ష్మయ్య , మాజీ ఉపసర్పంచ్ చింతల శ్రీను, కందికంటి సతీష్ ,పున్నపురాజు సైదులు పాల్గొన్నారు.

నేడు రఘువీర్‌రెడ్డి ప్రచారసభను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నేరేడుచర్ల

నల్గొండ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపుని కాంక్షిస్తూ శనివారం సాయంత్రం ఐదు 5 గంటలకు నేరేడుచర్ల పట్టణంలో రాష్ట్ర మంత్రివర్యులుఉత్తంకుమార్‌రెడ్డి సారథ్యంలో జరగబోయే కాంగ్రెస్ ఇండియా కూటమి పక్షాల సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొడతం చిన్న వెంకటరెడ్డి కోరారు. శనివారం ఆ పార్టీ కార్యాలయంలో జరిగిన పాత్రికేయుల సమావేశంలో సీపీఐ(ఎం), సీపీఐ నాయకులు పారేపల్లి శేఖర్‌రావు, ధనుంజయనాయుడులతో కలిసి మాట్లాడారు.నల్లగొండ పార్లమెంట్‌పరిధిలో ఇండియా కూటమి బలపరుస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని దేశంలోనే అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు అందరం కలిసికట్టుగా ఒక ప్రణాళికతో ఇంటింటి ప్రచారం చేసి నేరేడుచర్ల మండలంలో పట్టణంలో భారీ మెజారిటీ తీసుకు వచ్చేందుకు మనందరం కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ రాపోలు నరసయ్య , నేరేడుచర్ల మున్సిపల్ చైర్మెన్ బచ్చలకూరి ప్రకాష్, వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కట్ట రామారావు, వైస్‌చైర్మెన్ అలక సరిత, సింగల్ విండో చైర్మన్ రమణారెడ్డి, కాంగ్రెస్, సీపీఐ(ఎం),సీపీఐ నాయకులు రణపంగనాగయ్య, జ్యోతిబాబు, ఆకారపు వెంకటేశ్వర్లు, రావులసత్యం, కొదమగుండ్ల నగేష్, సిరికొండశ్రీనివాస్, లక్ష్మీచిలకరాజు శ్రీనివాస్, సైదానాయక్,దోరిపల్లి రవి, నన్నెపంగ శ్రీను, వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయం

నవతెలంగాణ-గరిడేపల్లి



పార్లమెంట్ ఎన్నికల్లో నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి గెలుపు ఖాయమని కాంగ్రెస్ మండలఅధ్యక్షులు అంజన్‌రెడ్డి తెలిపారు.మండలకేంద్రంలోని ఎమ్మెస్ భవనంలో శుక్రవారం దోసపాటిభిక్షం అధ్యక్షతన ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి విజయాన్ని కాంక్షిస్తూ వివిధ పార్టీలతో సమావేశం నిర్వహించారు.శనివారం ఎంపీ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి ప్రచారం ఉంటుందని, ఈ ప్రచారాన్ని జయప్రదం చేయాలని కోరారు.ఇండియా కూటమిలో భాగస్వాములైన కమ్యూనిస్టు పార్టీలు కాంగ్రెస్ అభ్యర్థి గెలుపు కోసం పనిచేయాలని కోరారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండలకార్యదర్శి ఎస్‌కె.యాకుబ్, యానాల సోమయ్య, అంబటి భిక్షం,నందిపాటి మట్టయ్య, బొల్లెపల్లి శ్రీనివాస్,పటాన్, మైబెల్లి, మీసాల మట్టయ్య, బొమ్మకంటి వెంకయ్య, జీలకర్ర పెంటయ్య, వీరస్వామి, వెంకటప్పయ్య ,ఆకుల అరవింద్ పాల్గొన్నారు.

ఎంత పోలింగ్ శాతం పెంచుకుంటే అంత మెజార్టీ సాధిస్తాం

నవతెలంగాణ-కోదాడరూరల్



ఎంత పోలింగ్ శాతం పెంచుకుంటే అంత మెజార్టీ సాధిస్తామని కాంగ్రెస్ మండల అధ్యక్షులు తూమాటి వరప్రసాద్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని కూచిపూడి, అడ్లూరు గ్రామాలలో నిర్వహించిన పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ నల్గొండ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.ఎండల్లో ఓటింగ్ శాతం తగ్గకుండా చూడాన్నారు. గడపగడపకు తిరుగుతూ ప్రచారం నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ మల్లెలరాణి, జెడ్పీటీసీ మందలపు కృష్ణకుమారి శేషు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఈర్ల సీతారాంరెడ్డి, అమర్నేనివెంకటేశ్వరరావు,మందలపు శేషు,గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డిపూడి అనంతరామయ్య,మాజీ సర్పంచులు కందుకూరి తిరపయ్య,గ్రామ శాఖ అధ్యక్షుడు సత్యనారాయణరెడ్డి,ప్రధానకార్యదర్శి రామాంజనేయులుయాదవ్,కాంగ్రెస్ సీనియర్ నాయకులు మోహన్‌రెడ్డి, చాప తిరపయ్య, చేతులరామకృష్ణ, ముత్యాలవీరయ్య, శెట్టి నాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుని ఎన్నిక

నవతెలంగాణ-వలిగొండ రూరల్

మండల పరిధిలోని వెలువర్తి గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులుగా మాజీ ఉపసర్పంచ్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఉక్కుర్తి స్వామిని శుక్రవారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి ఆధ్వర్యంలో వెలువర్తి గ్రామంలో నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఉక్కుర్తి స్వామి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేష్ రాజ్, వెలువర్తి ఎంపీటీసీ ఎడవెల్లి సత్తమ్మ యాదయ్య, మండల నాయకులు గరిసె రవి, బత్తిని లింగయ్య, బోళ్ల శ్రీనివాస్, చిలుకూరి సత్తిరెడ్డి, కాసుల వెంకన్న గౌడ్, బత్తెపు అంజయ్య, మల్లం శ్రీనివాస్ గౌడ్, కల్యాకారి చంద్రయ్య, బైరు సైదులు గౌడ్, బూడిది ఈదయ్య, పరకాల ముత్యాలు, దుడ్డు రమేష్, ఉక్కుర్తి చంద్రయ్య బూడిద బిక్షమయ్య, పిట్టల గణేష్, కాసుల నవీన్, చెవ్వ మధు, ఎడవెల్లి నరసింహ, కల్యాకారి హరికృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

గడపగడపకు బీఆర్‌ఎస్ ప్రచారం

నవతెలంగాణ-తిరుమలగిరి

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామా మల్లేష్ గెలుపు కోసం మండలంలోని గుండెపురి గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండలఅధ్యక్షులు సంకేపల్లి రఘునందన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్‌కుమార్,జెడ్పీటీసీ దూపటి అంజలి రవీందర్, మండల కార్యదర్శి తెడ్డు భాస్కర్, మాజీ గ్రంథాలయ చైర్మెన్ మోడెపు సురేందర్, కందుకూరి బాబు, బర్ల వెంకన్న, ఎస్టీ సెల్ అధ్యక్షులు యాకుబ్‌నాయక్, పీఏసీఎస్ వైస్‌చైర్మెన్ పానుగంటి నర్సింహారెడ్డి, సర్పంచ్ పాక వెంకన్న, కొమ్ము భిక్షం, మేడిదే శ్రీను,జాని, ఎల్లయ్య పాల్గొన్నారు.

కోదాడలో రఘువీర్‌రెడ్డి ముమ్మర ప్రచారం

నవతెలంగాణ-కోదాడరూరల్



కాంగ్రెస్ నల్లగొండ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యే ఉత్తంపద్మావతిరెడ్డి శుక్రవారం పట్టణంలో ముమ్మర ప్రచారం నిర్వహించారు. పట్టణంలో బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్‌ను కలిసి ప్రచారం నిర్వహించారు.పట్టణంలోని పలు దుకాణాలు, టీస్టాళ్ల వద్ద టీ కాచుతూ వినూత్న ప్రచారం నిర్వహించారు.కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఎమ్మెల్యే పద్మావతిరెడ్డి, నల్లగొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డి అన్నారు.పట్టణంలో మార్నింగ్ వాకర్స్,చిరు వ్యాపారుల వద్ద పార్లమెంట్ ఎలక్షన్‌లో కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపించాలని పట్టణ ప్రజలను ఓట్లు అభ్యర్థించారు.బిజెపి ప్రభుత్వం మతాన్ని అడ్డు పెట్టుకొని విధ్వంసాలు సృష్టిస్తుందని ఆరోపించారు.పదేళ్లుగా ప్రచారానికి పరిమితమైన బిజెపి ఎన్నికల్లో హడావిడి చేస్తుందని పేర్కొన్నారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ఎంపీ అభ్యర్థి రఘువీర్ రెడ్డి అత్యధిక మెజారిటీతో గెలిపిస్తే నల్గొండ జిల్లాలోని సమస్యలను తన సమస్యలుగా మన అందరి గొంతుకై పార్లమెంట్‌లో వినిపిస్తారన్నారు.మార్నింగ్ వాకర్స్‌కి సరైన వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు.త్వరలోనే పట్టణాన్ని సుందరికారణగా మారుస్తామని ఎమ్మెల్యే హామీఇచ్చారు.టీ స్టాల్,చిరువ్యాపారులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు.వారి వెంట టీపీసీసీ డెలికేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణరెడ్డి, పట్టణ అధ్యక్షుడు వంగవీటి రామారావు, మున్సిపల్ వైస్ చైర్మెన్ కందుల కోటేశ్వరరావు, గంధం యాదగిరి, షేక్ మదార్, సంపేట రవిగౌడ్, రాయపూడివెంకటనారాయణ, తదితరులు ఉన్నారు.

నియోజకవర్గ ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ- దేవరకొండ

దేవరకొండ నియోజకవర్గ ప్రాంత ప్రజలు ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నందున అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే నేనా వత్ బాలు నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. నియోజవర్గ ప్రాంతంలోని పలు చోట్ల 45-48 డిగ్రీల పైగా ఉష్ణోగ్రత నమోదు కావడం ప్రజలు ఆందోళనకు గురవుతున్నారని పేర్కొన్నారు.అధిక ఉష్ణోగ్రత ఉండడం వల్ల ప్రజలు వడదెబ్బకు గురి కాకుండా తగిన జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలిపారు.బయటకు వెళ్లి వచ్చిన తర్వాత అలసటగా అనిపించడం, శరీరం వేడి కావడం, తలనొప్పి, వాంతులు, విరేచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే వెంటనే చక్కెర ,ఉప్పు ద్రవాలతో పాటు శీతల పానీయాలు తీసుకోవాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి హామీ పనులకు వెళ్ళే వారు ఉదయమే వెళ్ళి త్వరగా ఇండ్లకు చేరుకోవాలని పేర్కొన్నారు.

'స్వార్థపరులు మాత్రమే బీఆర్‌ఎస్‌ను వీడారు'



నవతెలంగాణ-కొండమల్లేపల్లి

పూటకో పార్టీ మారేటటువంటి స్వార్థపరులు మాత్రమే బీఆర్ఎస్‌ని వీడారే తప్ప కార్యకర్తలు, ఓటర్లు ఏ ఒక్కరు కూడా పార్టీని వీడలేదని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఆర్ దసురు నాయక్, మండల యూత్ అధ్యక్షులు ఆర్ తులసి రామ్ నాయకులు అన్నారు. గురువారం రాత్రి పట్టణంలో ఏర్పాటు చేసిని విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కొంతమంది కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అయిపోయిందని మతి భ్రమించి మాట్లాడుతున్నారే తప్ప గ్రామాలలో, పట్టణాలలో బిఆర్ఎస్ పార్టీ అభిమానులే ఎక్కువ ఉన్నారన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో 10 ఎంపీ సీట్లు గెలుపొందడం ఖాయమన్నారు. నల్లగొండ జిల్లా ఎంపీ అభ్యర్థి 50 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం ఖాయమన్నారు. ఒక కొండమల్లేపల్లి మండలం నుంచే పదివేల ఓట్ల మెజార్టీ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు గుండెబోయిన లింగం యాదవ్, ఆర్ శ్రీను నాయక్, ఎంపీటీసీ నేనావత్ శంకర్ నాయక్, ఇస్లావత్ గోవింద్ నాయక్, పెద్ద శెట్టి సత్యనారాయణ, నరేందర్, వెంకటేష్, పాండు పాల్గొన్నారు.

జాతీయ కార్యవర్గ సభ్యులు అంజన్ మృతి పట్ల సంతాపం

నవతెలంగాణ-ఆలేరుటౌన్

సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు అంజన్ అకాల మృతి పట్ల శుక్రవారం ఆలేరు పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ ఆలేరు మండల కమిటీ సభ్యులు ప్రగాఢ సానుభూతి, సంతాపం వ్యక్తం చేశారు. చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి చౌడబోయిన కనకయ్య, పట్టణ నాయకులు ఆంజనేయులు, జాంగిర్ పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిరఘువీర్‌రెడ్డిని గెలిపించండి

నవతెలంగాణ-పాలకవీడు

ఇండియా కూటమిలో భాగంగా నల్గొండ ఎంపీ అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని సీపీఐ(ఎం) పార్టీ మండల కార్యదర్శి అనంత ప్రకాష్ కోరారు. మండలంలోని బొత్తల పాలెం గ్రామంలో ఆ పార్టీ శాఖా సమావేశంలో ఆయన మాట్లాడారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్యులపై పన్నులు వేసి కార్పోరేట్లకు దేశ సంపదను దోచిపెడుతున్నదని విమర్శించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) మండల నాయకులు వడ్డే సైదయ్య,గ్రామ శాఖ కార్యదర్శి ఆర్లపూడి వీరభద్రం, నాగేశ్వరరావు, లింగయ్య వీరస్వామి, సైదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధికూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలి

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఉపాధి హామీ కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని ఐఎన్టీయూసీ మండల అధ్యక్షుడు నన్నెపంగ శ్రీనివాస్ అధికారులు కోరారు. మండలంలోని దిర్శించర్ల గ్రామ ఊర చెరువులో పనిచేస్తున్న ఉపాధి హామీ కార్మికులకు మంచినీటిసదుపాయము లేక ఎండ తీవ్రత కు ఇబ్బంది పడుతున్నారన్నారు.ప్రథమ చికిత్స కిట్ కూడా అందుబాటులో లేదని, ఓఆర్ఎస్ పాకెట్స్ సదుపాయాలు కల్పించి పనిచేయించాలన్నారు.ఈ కార్యక్రమానికి ఉపాధికూలీలు పంగ వెంకన్న , గుగ్గిళ్ళ మనోజు కుర్రి లక్ష్మయ్య, ఉప్పు సైదులు , వేముల శ్రీను, నాగిరెడ్డి, వాసికార్ల కోటేశ్వరరావు,పగిడి నాగరాజు, కర్నె నాగిరెడ్డి లక్ష్మీ, సైదమ్మ, వెంకటమ్మ, పద్మ, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్,బీజేపీలను ఓడించాలి

నవతెలంగాణ-ఆత్మకూరుఎస్

భారత రాజ్యాంగంపై విద్వేషం కక్కుతున్న బీజేపీ, బీఆర్ఎస్‌లను ఓడించాలని తెలంగాణ జన సమితి మండల కన్వీనర్ కొల్లు కృష్ణారెడ్డి ప్రజలను కోరారు. తెలంగాణ జన సమితి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్దతిచ్చిన నేపథ్యంలో పార్టీ పిలుపు మేరకు కందగట్ల గ్రామంలో జన సమితి కార్యకర్తలతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మహేష్, నరేష్,రాజు, కార్తీక్, నర్సయ్య, వీరయ్య, సైదులు,రాములు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ కోసం పనిచేసిన వారికే స్థానిక సంస్థల్లో అవకాశం

నవతెలంగాణ- దేవరకొండ

పార్టీ గెలుపు కోసం పనిచేసిన వారికే స్థానిక సంస్థల ఎన్నికలలో అవకాశం ఉంటుందని ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. శుక్రవారం నేరేడు గుమ్మ మండలంలోని గుర్రపు తండా లో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నల్గొండ కాంగ్రెస్ పార్లమెంట్ అభ్యర్థి రఘువీర్ రెడ్డి ని దేశంలో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కమల్ల వెంకటయ్య,మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య, మాజీ ఎంపిపి పాలెంక నాయక్,రాష్ట్ర యూత్ జనరల్ సెక్రెటరీ కొర్ర రాంసింగ్ నాయక్, మాజీ సర్పంచ్ సుభాష్ లాల్, జైపాల్ నాయక్,శ్రీను, మురళి తదితరులు పాల్గొన్నారు.